

# మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



16లో.. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 8, జనవరి 2025 16 పేజీలు


## బిసి హాస్టల్లో
# ఫుడ్ పాయిజన్






GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE SUPERINTENDENT GOVT. GENERAL HOSPITAL, KARIMNAGAR

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ శర్మనగర్‌లో గల మహాత్మ జ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్‌తో 31 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు.దీంతో వారిని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.31 మందిలో 23మంది ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ కాగా మరో 8మందికి రాత్రి వరకు చికిత్స అందించి డిశ్చార్జ్ చేస్తామని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరారెడ్డి, విడుదల చేసిన హెల్త్ బులిటెన్ లో వెల్లడించారు. విరేచనాలు, వాంతులు, కడుపు నొప్పితో విద్యార్థినిలు హాస్పిటల్ లో అడ్మిట్ అయినట్లు ఆయన వివరించారు.ఎ వరికి ఎటువంటి ప్రాణాపాయం లేదని ఆయన తెలిపారు. దీంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. అసలు హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఎందుకు అయింది అనే వివరాలు తెలుసుకొని నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించినట్లుగా తెలుస్తోంది...

31 మందికి అస్వస్థ

విద్యార్థినులు అందరూ సురక్షితం

8మందికి రాత్రి వరకు చికిత్స అందించి డిశ్చార్జ్ చేస్తామని తెలిపిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్



# భూ బకాసురులు..

- కబ్జాకు గురి అవుతున్న కుంటలు, చెరువులు నాలాలు
- చెరువు శిఖం కనిపిస్తే ఖతం
- మట్టితో నింపి నిర్మాణాలు చేపట్టడం
- ప్రభుత్వ నిభందనాలకు వ్యతిరేకంగా పనులు చేస్తున్న రియల్టర్లు
- చూసి చూడనట్టు వ్యవహారిస్తున్న అధికారులు
- మత్స్యకారుల జీవనోపాధి కోల్పోయే అవకాశాలు
- కబ్జాదారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి
- జిల్లా ప్రజలు గంగపుత్రుల డిమాండ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
చెరువులు, కుంటలు , నాళాలు కబ్జాకు గురి అవుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. దింతో కొందరు వ్యాపారులు, భూకబ్జాదారులు, రియల్టర్లు చెరువులు, కుంటలు, నాళాలు పక్కనే భూములను కొనుగోలు చేయడం శిఖంభూమి ఎఫ్‌టిఎల్ లెవెల్ దాటి రాత్రికి రాత్రి మట్టి పోయడం నిర్మాణాలు చేపడుతున్న కానీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహారించడంతో ఆయా ప్రాంతాల ప్రజలు, పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి..దింతో పాటు మండల కేంద్రాలలో, గ్రామాలలో పట్టణాలోని వివిధ ప్రదేశాలలో గల చెరువులు, తూములు, కుంటలు, నాళాలు కొందరు రియాల్టర్లు, భూకబ్జాదారులు, వ్యాపారులు వారి వారి స్వాలాభం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం పెంపొందించుకోవడం కోసం చెరువులను, కుంటలను, నాలాలను కబ్జాకు గురిచేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు .

2లో..

## నిబంధనలకు విరుద్ధంగా
# పాఠశాలల నిర్వహణ




2లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త :** విద్యను వ్యాపారంగా మలిచి... తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేసి... విద్యార్థులను ర్యాంకుల పేరుతో బట్టీ పట్టించి... తరగతికో రేటు కట్టి చదువును అమ్మకపు సరుకుగా చేస్తున్న విద్యా సంస్థలపై ఒకటి రెండు సార్లు ఫిర్యాదులు అందే వరకు ఆ శాఖ అధికారులు దృష్టి సారించడం లేదు. నగరంలో ఇబ్బడి ముబ్బడిగా పాఠశాలలు పుట్టుకొస్తూ... ఆర్భాట ప్రచారాలతో విద్యార్థులను మోసం చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు కరువయ్యాయి. ఒక బిడ్డ చదువుకోవాలంటే ఎల్‌కేజీ మొదలు... పదో తరగతి వరకు డొనేషన్లు, స్కూల్ ఫీజులు, పుస్తకాలు, నోట్ బుక్స్, ప్రాజెక్ట్‌లు, బస్సు ఫీజులు ఇతర ఖర్చులతో మోత మోగుతున్నదని విద్యా వేత్తలు విశ్లేషిస్తున్నారు.

- గత ఐదేళ్లుగా రెన్యూవల్ చేసుకోని నిర్వహకులు
- సెలవు దినాలలో కూడా విద్యార్థులకు తరగతులు
- ఫిర్యాదుతో స్పందించిన పెద్దపల్లి విద్యా శాఖ
- పలు పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ

# భూ బకాసురులు..



మొదటి పేజీ తరువాయి..

జగిత్యాల జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ రోడ్డు,ధర్మపురి రోడ్డు,గొల్లపల్లి రోడ్డుతో పాటు కరీంనగర్ రోడ్డు, నిజామాబాద్ రోడ్డు లోని మంచినీళ్ళ బావి ప్రాంతంలో ఉన్న చింతకుంట చెరువుకండ్ల పెల్లి చెరువు,మోతె చెరువు తోపాటు అనేక చెరువులు కుంటలతో పాటు నాలాలను మట్టితో నింపుతూ ఆయా ప్రాంతాలలో నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువుల కుంటల పక్కన ఉన్న శిఖం భూములలో పంట పండించుకోవచ్చు,వాడుకోవచ్చు కానీ ఆ ప్రాంతంలో ఎలాంటి మట్టి పోసి చెరువును పూడ్చివేయడం గాని పాడు చేయడం నిర్మాణాలు చేపట్టడం కానీ చేయరాదు. కానీ నిబంధనలకు వ్యతిరేకంగా అనేక ప్రాంతాలలో లారీలు ట్రాక్టర్లతో మట్టిని రాత్రికి రాత్రి తరలించి కబ్జాలు చేస్తున్నారు. కానీ కొన్ని రోజుల నుండి జగిత్యాలలో కండ్లపెల్లి చెరువులో చర్లపల్లి శివారులోని శిఖ భూమిని చెరువును ఏకంగా ఆక్రమించి మట్టిని పోసి,కట్టడం మొదలుపెట్టారు. దీనిని చూసిన గంగపుత్రులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు వచ్చి దీనిపై స్పందించి వచ్చి చూసి వెళ్ళడం జరిగింది. కానీ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని జగిత్యాల పట్టణ గంగపుత్రులు పేర్కొంటున్నారు. సుమారు 1000 గంగపుత్రుల కుటుంబాల కు పైగా ఈ చెరువు మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఇలాగే చేస్తే మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటుంది అని మా కడుపులో కడుపులపై కొడుతున్నారు అని గంగపుత్రులు వాపోతున్నారు. ఇలాంటి చెరువులు కుంటలు నాళాలు చాలా కబ్జాకు గురి చేస్తున్నారు. అధికారుల స్పందన మాత్రం కరువు అయ్యిందని పలువురు పేర్కొంటున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులు కుంటలు నాళాలు కబ్జాకు గురికాకుండా చూడాలని శిఖం భూమిలో మట్టి పోయకుండా, నిర్మాణాలు చేపట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గంగపుత్రులు, జిల్లా ప్రజలు వేడుకుంటున్నారు...

**చెరువులు కుంటలు నాళాలు కబ్జా చేయడంతో మా గంగపుత్రుల జీవనోపాధి కోల్పోయే అవకాశాలు చాలా ఉన్నాయి : పల్లికొండ రవి వర్మ ఎఫ్ సి ఎస్ డైరెక్టర్ జగిత్యాల**



మొన్నటికి మొన్న చింతకుంట చెరువులోకి వెళ్లే నాలాను కొందరు మట్టిపోసి చదును చేసే క్రమంలో మా గంగపుత్రులు వెళ్లి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి సమస్యను పరిష్కరించారు. ఇప్పుడు ఏకంగా కండ్లపెల్లి చెరువులో మట్టి పోసి చెరువును ఆక్రమించి కట్టడాలు కడుతున్నారు అని అధికారులకు తెలియపరిచిన, కానీ సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు సత్వరమే స్పందించి వారిపై తగు చర్యలు తీసుకోని ఈ చెరువుల మీద ఆధారపడి బతుకుతున్న మా గంగపుత్ర బిడ్డలకు న్యాయం చేయగలరు.





# నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల నిర్వహణ

మొదటి పేజీ తరువాయి..







ఇప్పటికే ప్రైవేట్ విద్యా సంస్థల్లో అడ్మిషన్ల ప్రక్రియ మొదలైందంటే వాటి లాభాల దూరదృష్టి ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు.

**నియంత్రణ కరువు !**

నగరంలో గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు 10కి పైగా ఉన్నాయి. వీటిలో విద్యా వ్యాపారం అడ్డూ అదుపు లేకుండా పోతోంది. స్టేట్, సిబిఎస్ఈ, ఐసిఎస్ తదితర బోర్డుల పేరిట ఫీజుల దోపిడీ, ఇష్టారీతిన తరగతులు యథేచ్ఛగా జరుగుతున్న పర్యవేక్షణ గానీ, నియంత్రణ గానీ మచ్చుకైనా కనిపించడం లేదు. నాణ్యమైన విద్యా బోధన, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని నమ్మబలుకుతూ గత ఏడాది కంటే యాభై నుంచి నూరు శాతం వరకు ఎక్కువగా ఫీజులను వసూలు చేసే ప్రణాళికలను యాజమాన్యాలు అమలు చేస్తున్నాయి.

**2019 నుంచి నో రెన్యూవల్ !**

2019 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కొన్ని పాఠశాలలు రెన్యూవల్ చేసుకోలేదు. దీంతోపాటు ఆయా పాఠశాలల్లో ఫైర్ సేఫ్టీ, శానిటరీ, మున్సిపల్, పోలీసు, షిఫ్టింగ్ ధ్రువీకరణ పత్రాలు సమర్పించ లేదు. గత కొంత కాలంగా జరుగుతున్న ఈ విద్య మాఫియాను అడ్డుకోవడానికి కొంత మంది స్థానికులు పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఆ శాఖ అధికారి మాధవి స్థానిక మార్కండేయకాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భయంకరమైన నిజాలు బయట పడ్డాయి. వెంటనే ఈ పాఠశాలతోపాటు మార్కండేయకాలనీలోని ఐఎల్ఎమ్ పబ్లిక్ స్కూల్, ఇండో అమెరికన్ స్కూల్, బ్రిలియంట్ గ్రామర్ స్కూల్, కృష్ణవేణి స్కూల్, ఎన్టీపిసిలోని కృష్ణవేణి స్కూల్‌కు షోకాజు నోటీసులు జారీ చేశారు. సెలవు దినాలలో తరగతులు నిర్వహించినా, పాఠశాల రెన్యూవల్స్ చేసుకోకపోయిన పూర్తి స్థాయిలో గుర్తింపు రద్దు చేస్తామని హెచ్చరించారు.

## జర్నలిస్ట్ చంద్రకర్ హత్యా దోషులను కఠినంగా శిక్షించాలి

**ఇల్లందు అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త:**

జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. చత్తీస్ గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాకు చెందిన ఎన్డిటీవీ రిపోర్టర్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఓ కాంట్రాక్టర్ రోడ్డు పనులు పూర్తి చేయకుండానే బిల్లులు తీసుకున్నవైనాన్ని జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ వెలుగులోకి తెచ్చాడన్నారు. దీంతో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు పనులపై విచారణ చేపట్టింది. దీంతో కక్ష పెంచుకున్న కాంట్రాక్టర్ పథకం ప్రకారం ఈ నెల ఒకటో తేదీన ముఖేష్ చంద్రకర్ ను అత్యంత దారుణంగా హత్య గావించాడన్నారు. చేసిన తప్పులను సరి చేసుకోవాల్సింది పోయి వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టును హత్య చేయడం విచారకరమన్నారు. చంద్రకర్ లాంటి జర్నలిస్టుల హత్యలు ఈ దేశంలో కొత్తవి కాదన్నారు. సమాజంలో జరుగుతున్న అనేక నేరాలను తప్పులను వెలికితీస్తున్న రిపోర్టర్ల పై దాడులు ఆగడం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జర్నలిస్టులు కూడా తమను తాము రక్షించుకునేందుకు ఐక్యంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. చంద్రకరణ చంపిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సరికొండ ప్రసాద్, మాటేటి మధు, శనిగారపు రాజేష్, శేషు, సురేంద్రబాబు, చాగర్ల సంతోష్, బత్తుల రాధాకృష్ణ, మహేందర్, నందు, విజ్ఞాన్, రాకేష్, సునీల్, డానియల్, సలీం తదితరులు ఉన్నారు.

## ఫిక్స్డ్ వేతనాలు ఇవ్వాలి

**ఇల్లందు, జనవరి 7, ప్రభాతవార్త:**

ఆశా కార్యకర్తలకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు ఏరియా ఆసుపత్రి, రొంపేడు, కొమరారం, గుండాల, ఆళ్లపల్లి, సులానగర్ ఆస్పత్రుల వద్ద సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణలు మాట్లాడారు. కరోనా సమయంలో కూడా నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా ఆరోగ్యాలను కాపాడిన ఆశా వర్కర్లకు ఇప్పటివరకు ఫిక్స్డ్ వేతనం లేదన్నారు. దానికి తోడు టార్గెట్లు విధిస్తూ, అధిక పని భారాన్ని మోపుతున్నారు అన్నారు. ఈ విషయాలపై రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించి హైదరాబాదులోని కమిషనర్ ఆఫీస్ వద్ద ధర్నా చేశామన్నారు. ఆరోగ్య శాఖ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చి, మంత్రి సీతక్కతో చర్చలు జరిపిమన్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ నెల 10వ, తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు ఆశ వర్కర్ల సమస్యలపై వినతి పత్రాలను అందించనున్నమన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు వజ్జ సుశీల, చీమల రమణ, ఉమాదేవి, సుగుణ, హైమా, మల్లేశ్వరి, లక్ష్మి ఉన్నారు.

## సిఐటియు ధర్నాను జయప్రదం చేయండి

**కారేపల్లి,జనవరి 7 ప్రభాతవార్త:**

ఆశా వర్కర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈనెల 10న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని నాయకులు కొండ బోయిన నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాల జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు.ఈ సమావేశంలో సింగరేణి మండల కన్వీనర్ కే.నరేంద్ర,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ ఈనెల 10వ తారీఖున ఎమ్మెల్యే ఇండ్ల ముందు జరిగే ధర్నాకు,అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఆశాలకు18 వేల రు. ఫిక్స్డ్ వేతనాన్ని ప్రకటించాలని,ఆశ వర్కర్ల ఇతర సమస్యలపై పెద్ద ఎత్తున ప్రభుత్వాన్ని స్పందింప చేయడంలో ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.ఈ సమావేశంలో వాంకుడోత్ కమల,ఎల్లబోయిన రాధా,కళ్యాణి,కుమారి, సరస్వతి,పద్మ,సుజాత,అచ్చమ్మ,ఈసాల ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేది ప్రభుత్వ కళాశాల

**కారేపల్లి జనవరి 7 ప్రభాతవార్త:**

కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వం సమకూరుస్తున్న సదుపాయాల కనుగుణంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేది ప్రభుత్వ జూనియర్ కళాశాల మాత్రమేనని కారేపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అన్నారు. సింగరేణి మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు వివిధ గ్రామాల విద్యార్థులను ప్రవేశం కల్పించే క్రమంలో గత డిసెంబర్ మూడో తేదీ నుండి ప్రత్యేక అడ్మిషన్ డ్రైవర్ను కళాశాల సిబ్బంది నిర్వహించారు. దీని కనుగుణంగా గేట్ కారేపల్లి పేరుపల్లి కారేపల్లి పోచారం కామేపల్లి గోవిందరాల పాఠశాలలను సందర్శించారు.

# రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ ధర్నాలు

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ ధర్నాలు, ఆందోళనలు చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్కె గార్డెన్స్ లో మంగళవారం ఎమ్మెల్యే విజయ రమణా రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ లీడర్లు రోడ్లపైకి వచ్చి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రెండు సార్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణ మాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల చొప్పున రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. నియోజక వర్గంలో రూ.239 కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల రుణ మాఫీ కాని కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు. సన్న వడ్లకు రూ.59.20కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమా చేశామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు అందిస్తామని తెలిపారు. రైతులకు ఇలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సంక్షేమ పథకాలు చేపడుతుంటే 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ రైతులకు ఏం చేసిందని ఆయన నిలదీశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ చేస్తున్న ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ రేస్ ఫార్ములా కేసులో కెటిఆర్ ప్రజలకు చెప్పేదొకటి చేతల్లో చేసేది మరొకటిగా ఉందని అన్నారు. ఒకవైపు విచారణకు హాజరవుతా అవసరమైతే జైలుకు వెళ్తా అని ప్రగల్బాలు పలికిన కెటిఆర్ తిరిగి అరెస్ట్ భయంతో గౌరవ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారని అన్నారు. గౌరవ హైకోర్టు తాజాగా ఆయన పిటిషన్ కొట్టి వేసిందని అన్నారు. ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాలంటే ఎసిబి విచారణకు హాజరు కావాలని విజయ రమణా రావు సూచించారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య, బూతగడ్డసంపత్, బండారి రామ్మూర్తి, సందనవేమి రాజేందర్, తూముల సుభాష్, ఆశ్రాఫ్, సయ్యద్ మ స్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కుమార్, గాజుల రాజమల్లు, సామ రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, అల్ల సుమన్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, సర్వర్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:

మండలములోని పొత్తూర్ గ్రామం శివారు లో గల బిక్క వాగు నుండి వెల్జిపూర్ కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను మంగళవారం స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు .సోనవేని నాగరాజు, తండ్రి బాలయ్య ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు .అక్రమంగా ఇసుక తరలించే వారిపై చట్ట రీత్యా చర్యలు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు

### పొలంలో గుండె పోటుతో రైతు మృతి

కోనరావుపేట, ప్రభాతవార్త.

మండల కేంద్రానికి చెందిన దొబ్బల గంగారాం (57) అనే వ్యక్తి వ్యవసాయ క్షేత్రంలో పని చేస్తున్న తరుణంలో గుండె పోటు వచ్చి మృతి చెందాడు. రోజూ వారిగా తన పంట పొలంలో పనికి వెళ్లి పని చేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా గుండె పోటు వచ్చింది. గమనించిన స్థానికులు అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్ద గుండె పోటుతో మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అన్ని హంగులతో చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయండి

మంత్రి శ్రీధర్ బాబుకు మత్స్య సంఘం అధ్యక్షుడు క్రాంతి విజ్ఞప్తి

మంథని ప్రభాతవా ర్తమంథని మున్సిపల్ అభివృద్ధి లో భాగంగా నూతన నాన్ వెజ్ మార్కెట్ ను ఏర్పాటు చేయటంలో భాగంగా చేపలు మార్కెట్ ను నూతన హంగులతో ఏర్పాటు చేయాలని మంథని మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు. పోతరవేన క్రాంతికుమార్ మంత్రి శ్రీధర్ బాబును కోరారు. మంగళవారం మంథని పట్టణంలో నూతనంగా నిర్వహించి నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి భూమి పూజ చేయడానికి వచ్చిన సందర్భంగా ఆయన మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మార్కెట్ లో మత్స్యకారుల కొరకు ఫిష్ మార్కెట్ కలిగి ఉన్నందున కొంత మంది మత్స్య కారులు ఉపాధి పొందుతున్నారని అందువలన ఇప్పుడు ఏర్పాటు చేయబోయే నూతన నాన్ వెజ్ మార్కెట్ లో తిరిగి ఫిష్ బిల్డింగ్ ఏర్పాటు చేసి మార్కెట్లో మరిన్ని సదుపాయాలతో షెటర్స్ పెంపుదల చేయాలని అలాగే మంథని నుండి వివిధ ప్రాంతాలకు చేపలు ఎగుమతి జరిగే విధంగా ప్రణాళిక బద్దంగా ఆలోచన చేయాలని ఆయన కోరారు. మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి అనుకున్న దానికి పదింతలు ఎక్కువగా మత్స్యకారులకు అభివృద్ధి ఉంటుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా బోయిన్ పేట్ బ్రిడ్జి కట్ట నుండి లక్ష్మీ దేవర టెంపుల్ కట్ట వరకు చెడిపోయిన రోడ్డును పునరుద్ధరించాలని అడగడంతోనే మున్సిపాలిటీ యంత్రాంగానికి వెంటనే దిశానిర్దేశం చేసి త్వరితగతన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజ్ఞప్తికి స్పందించిన మంత్రి మంత్రి శ్రీధర్ బాబు కు మత్స్యకారుల అందరి తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ నాయకులు పోతరవేని అర్జున్, సబ్బని సమ్మయ్య, నరెడ్ల కిరణ్, గుండా సాగర్, సిలివేరి భూమయ్య, డిష్ రాజు, జడిగల లక్ష్మణ్ మత్స్యశాఖ సభ్యులు పాల్గొన్నారు.



# చందుర్తి మండలం లో కల్వర్టుల తనిఖీ

చందుర్తి జనవరి 7 ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో మర్రిగడ్డ గ్రామం నుండి లింగంపేట అటవీ ప్రాంతంలో ప్రధాన రహదారిలో బాంబు స్క్వాడ్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా కల్వర్టులు,రోడ్లు అణువణువు తనిఖీ చేస్తున్నారు. ఈ ప్రాంతంలో బాంబుస్క్వాడ్ తనిఖీలతో ఏమి జరిగిందో తెలియక గ్రామాల్లో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గతంలో 2000 సంవత్సరంలో లింగంపేట ఆటవీ ప్రాంతంలో వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై మావోయిస్టు నక్సల్స్ పేల్చిన మందు పాతరకు అప్పటి చందుర్తి ఎస్ఐ శ్రీనివాసరావు దుర్మరణం చెందాగా పలువురు పోలీసులు గాయపడ్డారు. మళ్లీ ఈ ప్రాంతంలో బాంబు స్క్వాడ్ తనిఖీలు జరుగుతుండడంతో ఏం జరిగిందోనని ప్రజలు ఉలిక్కిపడ్డారు,. వీవీపీల భద్రతలో భాగంగా కల్వర్టులను తనిఖీలు చేపట్టినట్లు పోలీసు పేర్కొన్నారు.

# విలాసాగర్ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

బోయినిపల్లి, ప్రభాత వార్త:



మంగళవారం బోయినిపల్లి మండలం విలాసాగర్ జడ్పి హెచ్ఎస్ పాఠశాలను జిల్లా విద్యా శాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం సమావేశం నిర్వహించి విద్యార్థులందరికి గుణాత్మక విద్య అందించాలని, చక్కగా బోధన చేయాలని, ఉపాధ్యాయులందరూ భాషా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించారు. మోనూ ప్రకారం వండి, వడ్డించాలని తెలిపారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెర్ కు విద్యార్థి హరిహరన్ ఎంపిక

రుద్రంగి ప్రభాత వార్త:



మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలంలో నిన్నటి మంగళవారం నుండి జరుగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెర్ లో రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న హరిహరన్ అనే విద్యార్థి జిల్లా నుండి ఎంపిక కాగ అట్టి విద్యార్థి న్యాచురల్ ఫార్మింగ్ విభాగానికి స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్ అనే ఎక్స్ బిట్ లో ప్రదర్శన ఇవ్వనున్నాడు. సైన్స్ ఫెర్ కు విద్యార్థి హరిహరన్ ఎంపికపట్ల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, కరస్పాండెంట్ ఏలిగేటి నరేష్ అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుండి వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్రస్థాయిలో పాల్గొనడం మా స్కూల్ విద్యార్థి అవడం గర్వంగా ఉందని పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, గైడ్ టీచర్ కిరణ్ కుమార్ అన్నారు.

## పిసిసి అధ్యక్షు లు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



డిచ్పల్లి కేఎన్ఆర్ గార్డెన్స్ లో నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ , జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీప్ దాస్ మున్షీ, టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, టీ ఎస్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి లకు పుష్ప గుచ్ఛాం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం , కౌన్సిలర్స్ , పార్టీ నాయకులు కార్యకర్తలు తదితులున్నారు.

## వ్యభిచార ముఠా గుట్టురట్టు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలో ఆదర్శనగర్‌లోని శివారు ప్రాంతంలో గత కొంత కాలంగా వ్యభిచారం నడుస్తుండగా, అట్టి ముఠాను సోమవారం రాత్రి పోలీసులు గుట్టు రట్టు చేశారు. వివరాల ప్రకారం ఆదర్శనగర్ శివారులోని ఒక ఇంట్లో వ్యభిచారం నడుస్తుందన్న సమాచారం మేరకు కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసి సోదా చేయగా ఆ ఇంట్లో ఇద్దరు మహిళలు, ముగ్గురు వ్యక్తులను పట్టుబడ్డారు. ఈ 5గురి ముఠాలో ఒక నిర్వాహకుడుతో పాటూ వ్యభిచారం చేస్తున్న ఇద్దరు మహిళలు, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశారు. వ్యభిచారంలో పట్టుబడ్డ మహిళలద్దరినీ జగిత్యాల జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్‌కు తరలించారు. ఈ ముఠా సభ్యులంతా జగిత్యాల, రాయికల్, మల్లాపూర్, నిజామాబాద్ మండలాలకు చెందిన వారిగా గుర్తించగా, గత 6నెలలకు పైగా ఆ ఇంటిని కిరాయికి తీసుకొని ఈ వ్యభిచారం నడిపిస్తున్నట్లు సమాచారం.?

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించాలి

మంథనిరూరల్ ప్రభాతవార్త :



మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం టెలి మానస్‌ఖి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష సూచనల మేరకు విద్యార్థులకు టెలి మానస్ కౌన్సిలర్లు డా.ఒర్సు రాయలింగు, ఇనుములపల్లి జ్యోతి విద్యార్థులకు పరీక్షల వల్ల భయం పోగట్టడం,మానసిక ఒత్తిడిని జయించడం ఎలాగో చెప్పడం జరిగింది.విద్యార్థులను ఉద్దేశించి టెలి మానస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ రానున్న పరీక్షల్లో భయాన్ని విడిచి ఆత్మస్థైర్యంతో ముందుకు ఎలా వెళ్ళాలి,మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి,పట్టుదలతో చదివితే విద్యార్థులు విజయం సాధిస్తారని,ఖచ్చితమైన ప్రణాళిక వేసుకొని చదివితే తప్పకుండా పరీక్షల్లో ఉత్తీర్ణులౌతారని తెలిపారు.విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండి అధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు చదువుతూ,రాస్తూ ఉంటే తప్పకుండా పరీక్షల్లో విజయం పొందుతారని కౌన్సిలర్ ఇనుములపల్లి జ్యోతి తెలిపారు.అలాగే కళాశాల ప్రధానాచార్యులు కోట ఉష మాట్లాడుతూ విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండి,చదువును శ్రద్ధగా చదివితే తప్పకుండా పాస్ అవుతారని,విద్యార్థులు మనసు పెట్టి పట్టుదలతో కష్టపడి చదివితే ఎటువంటి భయాలు లేకుండా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో కాంగ్రెస్ పార్లమెంటు స్థాయి సమావేశం

**జగిత్యాల నుండి వాహనాలలో భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు**
**ఆరు గ్యారెంటీ ల అమలుపై కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఆర్ గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం నుండి నిజామాబాద్ వరకు కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులతో బారి ర్యాలీగా బయల్దేరారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనంతరం నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి లోని రే వి శి గార్డెన్ లో నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు రుణమాఫీ 200 యూనిట్ల విద్యుత్ ఉచిత బస్ పలు అంశాలపై మాట్లాడారు వారి వెంట. మండల స్థాయి నాయకులు కౌన్సిలర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు...



## కోరుట్ల వార్త

## వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త



నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అధికారంలో ఉండి వీధి రౌడీల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి దాడులు చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే చేతకానీ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమికొడుతామన్నారు. పోలీసు వ్యవస్థ అధికార పార్టీకొ కొమ్ము కాయకుండా బీజేపీ కార్యాలయంపై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## సనాతన ధర్మమే ఈ సమాజానికి రక్ష

**ముగిసిన బ్రహ్మవైవర్త మహాపురాణ సప్తాహం**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



సాంకేతిక విపరీతంగా పెరిగి, పాశ్చాత్య మోజులో ఉన్న ప్రస్తుత సమాజానికి సనాతన ధర్మమే శ్రీరామ రక్ష అని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవీ కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా జరుగుతున్న బ్రహ్మవైవర్త మహా పురాణ సప్తాహ ముగింపు మంగళవారం భక్తులను అలరించింది. "సర్వేజనా సుఖినోభవంతు" అనే ఆర్యోక్తితో కుల, మత, వర్ణ, వర్గ, లింగ బేధాలు లేకుండా అందరూ బాగుండాలనేదే మన సనాతన ధర్మమన్నారు. మన మనుగడకు ఉపయోగపడే పంచభూతాలైన నీరు, నిప్పు, భూమి, ఆకాశం, వాయువు దేవతా స్వరూపాలుగా పూజించమన్నది సనాతన ధర్మం అని వివరించారు. వారం రోజుల పాటూ అద్భుతమైన ప్రవచనాన్ని అలరించిన మహేశ్వరశర్మను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కమిటీ చైర్మెన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, రావమడుగు శ్రీనివాస్‌రావు, వనపర్తి చం ద్రం, బోగ శ్రీధర్, మంచాల రాజలింగం, సుందరవరదరాజన్, మహేష్, రామారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో గత 24 సంవత్సరాల నుండి నూతన సంవత్సర తొలి మంగళవారం రోజున శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం జనవరి నెల తొలి మంగళవారం రోజున కూడా ఆలయ అర్చకులు శ్రీ దెందుకూరి భాస్కర్ శర్మ, శ్రీ శ్రీధర అశోక్ గురుస్వామి ఆధ్వర్యంలో 25వ సంవత్సరం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ కన్నుల పండుగగా నిర్వహించారు. ఇట్టి పడి పూజ కార్యక్రమంలో సాయి సత్సంగ్ భజన మండలి కరీంనగర్ వారు హనుమాన్ సేవా సమితి ఆహ్వానం మేరకు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పాల్గొన్నారు. ఇది సాయి సత్సంగ్ భజన మండలి కరీంనగర్ వారికి 915వ సత్సంగం అని భజన మండలి వారు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, హనుమాన్ సేవా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

భీమారం, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఆకునూరి శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదా నికి గురై మృతి చెం దాడు. కాగా ఆయన కుటుంబాన్ని చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి వారి కుటుం బానికి ధైర్యం చేప్పారు. శంకర్ కుమారుడు శివ హోటల్ మేనేజ్మెంట్ డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతుండగా, తండ్రి దూరం కావడంతో చదువుకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని మేనేజ్మెంట్ ఫీజు చెల్లిస్తానని, చదువులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెక్కపల్లి రఘు, పల్లి అర్జున్, బస్వరాజుల రాజు, రవీందర్‌రావు, మధుకర్‌రావు, అజిత్‌రావు, రాజబోస్, పరమేశ్వర్, నాగరాజు, రఘు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి పత్రం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామ ప్రజలు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ రఘురాముల కోట హామ్లెట్ గ్రామం ఒక గ్రామ పంచా యతీ గా ఉన్నాయని రఘురాముల కోట యందు అన్ని వర్గాల కుల సభ్యులు ఉన్నారని తిమ్మాపూర్ గ్రామంలో 600 వరకు ఒక ఎస్సీ జనాభా మాత్రమే ఉందని ప్రజల ఆకాంక్ష మేరకు తిమ్మాపూర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేసిన తిమ్మాపూర్ గ్రామ ప్రజలు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రభాతవార్త ఎలిగేడు :

ఎన్నికల్లో గెలవడానికి అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మోసం చేస్తుందని ఎలిగేడు మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్రావు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి లు అన్నారు మంగళవారం మాజీ ఎమ్మెల్యే దాసరి ఆదేశాల మేరకు ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక రైతులకు 15వేల రైతుబంధు ఇస్తామని 12000 ఇస్తానని రైతులను మోసం చేస్తుందన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరగలేదని సన్న వడ్లకు ఇచ్చే బోనస్ కొంతమంది రైతులకు మాత్రమే వచ్చిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రైతులను దగా చేస్తుందని విమర్శించారు విషయం తెలుసుకున్న జూలపల్లి పోలీసులు ధర్నా చేయకుండా నాయకులతో మాట్లాడి శాంతింప చేశారు ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బద్దం తిరుపతిరెడ్డి గోలే లక్ష్మణ్ బసంపల్లి రాజేశం జల్లి రమేష్ సంతోష్ తంగిళ్ళ కుమార్ బాసంపల్లి వినోద్ బాపయ్య తీటి కుమారులతోపాటు పలువురు పాల్గొన్నారు

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:

నూతనంగా జూలపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సనత్ కుమార్ రెడ్డి ని జూలపల్లి మండల ఆటో యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షులు మద్దెల నరేష్,ఉపాధ్యక్షులు ఎండి.అయూబ్,ప్రధాన కార్యదర్శి నిశాంత్,క్యాషియర్ వేల్పుల సందీప్,కార్యదర్శి ధామ రవి, గ్రామ శాఖ అధ్య క్షులు వెంకటరమణ,ఇంజాపూరి సోనీ, ఎండి.రహీం,శ్రావణ్,జనప తిరుపతి, అర్.తిరుపతి,అంజి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా "లక్ష పుష్పార్చన"

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అతిపురాతనమైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో "లక్ష పుష్పార్చన" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు బీర్నంది నరసింహాచారి ఉదయం తిరుప్పావై సేవా కాలం, ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం సాయంత్రం ఉత్సవమూర్తుల ప్రత్యేక పూలతో అలంకరణ చేసి లక్ష పుష్పార్చన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈఓ. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆండాళ్ గోష్టి బృందం సభ్యులు, శ్రీవేంకటేశ్వర భజన మండలి సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పలు దుకాణాల్లో మున్సిపల్ దాడులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని పలు దుకాణాల్లో మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. స్థానిక మిల్క్ హౌస్, బెంగుళూర్ అయ్యంగార్ బేకరీల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం పరుచుకొని, గడువు అయిపోయిన తినుబండారాలు నిలువ ఉంచి అమ్మినవారికి సుమారుగా రూ.6 జరిమానాతో పాటూ బట్ట సంచులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ బాలె అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం

మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త



మైనర్లకు ద్విచక వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని మేడిపల్లి ఎస్సై శ్యామ్‌రాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మైనరు పిల్లలు వాహనాలు నడుపుతూ అనుకో కుండా ఏదైనా ఆక్సిడెంట్స్ చేస్తే వాహనదా రునిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి మేడిపల్లి మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించి మైనర్లను వాహనాలకు దూరంగా ఉం చాలని, వాహనాలు ఇచ్చి శిక్షార్హులు కావద్దని సూచించారు.

# ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా వాహనాలు నడపాలి

**ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి**

**రోడ్డు భద్రత మాసోత్సవాల్లో జిల్లా రవాణాశాఖధికారి శ్రీనివాస్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఓవర్ స్పీడ్, నిర్లక్ష్య డ్రైవింగ్ అనే మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాల్సిన బాధ్యత డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరిపై ఉందని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాలను జగిత్యాల ఆర్టీసీ, రవాణా శాఖ సంయుక్తంగా మంగళవారం జగిత్యాల కొత్త బస్టాండ్ లో డిపో మేనేజర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించగా డిటిఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరు కాగా , జగిత్యాల పట్టణ సీ ఐ వేణుగోపాల్, ఎంవిఐ లు రామారావు, అభిలాష్, ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, కవిత రెడ్డి, ఆర్టీసీ, రవాణా శాఖ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీటీఓ శ్రీనివాస్ మాట్లాడుతు రోడ్డు ప్రమాధాలు ఉగ్రవాధం, భూకంపాల కంటే ప్రమాధమని చెబుతూ ఎక్కువగా వీటివల్లే మరణిస్తున్నారని అన్నారు. చిన్న నిర్లక్ష్యం మూలంగా ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడుతుందని, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని చెబుతూ ప్రయానికుల బాధ్రతే లక్ష్యంగా వాహనాలు నడుపాలని ట్యాక్సీ, ఆటో, కార్లు, ఇతర పెద్ద వాహనాల డ్రైవర్లకు సూచించారు. దేశంలో ప్రమాధాలు 2 శాతం జరిగితే మృతులు ఎక్కువగా 11 శాతం ఉంటున్నారని, భద్రత నిజాజీవితంలో ముఖ్యమని పేర్కొన్నారు. మైనర్లు డ్రైవింగులో ప్రమాదం జరిగితే 199ఏ ప్రకారం మైనర్ తో పాటు వాహనం రిజిస్ట్రేషన్ దారునికి శిక్ష పడుతుందని శ్రీనివాస్ తెలిపారు. 25 నుండి 30 ఏళ్ల యువత దేశానికి చాలా ముఖ్యమని చెబుతూ యువత ప్రమాదలా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్పీడులో ఏమరుపాటు పనికి రాధని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదలను నివారుంచవచ్చన్నారు. ప్రయానికులను సురక్షితంగా గమ్యం చేర్చుతుందని ఆర్టీసీ సంస్థకు మంచి పేరుందని దాన్ని కాపాడుకోవాలని సూచించారు. జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. వేణుగోపాల్ మాట్లాడుతూ నిర్లక్ష్యం, దూకుడుతోనే ప్రమాధాలు జరుగుతున్నాయని, తాగి డ్రైవింగ్ చేయారాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, అర్సీ బుక్, ఇన్సూరెన్స్ కలిగి ఉంటే ప్రమాదం జరిగితే భీమా వర్తిస్తుందని చెబుతూ హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే



ప్రమాధాలను అరికట్టావాచ్చన్నారు. భారత దేశంలో రోగాల ద్వారా కాకుండా రోడ్డు ప్రమాదలా వల్లనే ఎక్కువగా చనిపోతున్నారని సీఐ ఆందోళన వ్యక్తం చేశారు. జరిమానాలు కడుతున్నారు కానీ ట్రిపుల్ రైడ్, సెల్ ఫోన్ మాట్లాఫుతూ, లైసెన్స్ లేకుండా, రోడ్ సేఫ్టీ పాటించకుండా, మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారని వీటిని పోలీస్ శాఖ ఉపేక్షించదని సీఐ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత మాట్లాడుతూ రోడ్డు ప్రమాధలు జరుగకుండా, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడుపాలన్నారు. మైనర్లకు వెహికిల్స్ ఇవ్వవద్దని పేరెంట్స్ కు ఆమె సూచించారు. హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించి డ్రైవింగ్ చేయాలన్నారు. డిపో మేనేజర్ సునీత కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఘనంగా సన్మానించారు.

## పట్టణంలో హోటల్లో షాపులలో తనిఖీలు చేపట్టిన మున్సిపల్ వార్డు ఆఫీసర్లు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్లు మంగళవారం హోటల్స్, దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వార్డు ఆఫీసర్లు పలు హోటల్లో తనిఖీలు చేస్తూ హోటల్లోని అపరిశుభ్రంగా ఉన్న వాటిని పదార్థాలను అమ్మకూడదని, పరిశు భ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలను తయారు చేయాలని లేని ఎడేలా కఠిన చర్యలు తీసుకుంటామని, అపరిశుభ్రం పాటించని హోటల్ పై 6500 ఫైన్ విధించామని మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ రెడ్డి తెలిపారు.

## దేశ చరిత్రలో రైతుకి పెట్టుబడి సాయం ఇచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలం మొరపల్లి గ్రామంలో రైతు భరోస కింద 15000 ఇస్తా అని 12000 ఇవ్వడం పై దానికి నిరసనగా రైతుల తో కలిసి పోలాల వద్ద నిరసన తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా కింద ఎకరానికి 15000 ఇవ్వాలని 2 లక్షల రుణమాఫీ ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రతి ఒక్కరికిని రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ అందరికి ఏకకాలంలో రుణమాఫీ అయింది అని పేద రైతులకు న్యాయం చేశామని అంటున్నారు. దానికి గాను క్షేత్రస్థాయిలో వెళ్లి రైతులతో మాట్లాడి నిజ నిజాలు తెలుసుకోవాలని అన్నారు రుణమాఫీ కాని వాళ్లు ఊర్లో ఇంకా చాలామంది ఉన్నారని ప్రత్యక్షంగా ఈరోజు రుణమాఫీ కానీ రైతులతో స్వయంగా మాట్లాడడం జరిగిందన్నారు దేశానికి అన్నం పెట్ట రైతన్నకు సున్నం పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు ఆనంద రావు తుమ్మ గంగాధర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అసిఫ్ నాయకులు కమలాకర్ రావు ,గంగరావు,పడగల గంగా రెడ్డి బుర్ర ప్రవీణ లక్ష్మణ్ సన్నిత్ రావు బాలె చందు శరత్ రెడ్డి ఎల్ల మహేష్ పెండెం శ్రీనివాస్ మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి లు ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ విప్ మరియు ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ టీఎన్జీవో ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగుల సమస్యలు ఏమి ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కారించే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు మధుకర్, విద్యాసాగర్, శ్రీనివాస్, నగరాజు, గణేష్, శాహిద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన కొడిమ్యాల కళాశాల విద్యార్థులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఈనాడు దినపత్రిక ఆధ్వర్యంలో కరీంనగర్ డా.బి. ఆర్. అంబేద్కర్ స్టేడియంలో సోమవారం రోజున జరిగిన ఈనాడు స్పోర్ట్స్ లీగ్2024 లో కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 19 బాలికల విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో జి. రిషిక (సిఈసి) మొదటి స్థానంలో, ఏ.లావణ్య (ఎంపిసి) రెండవ స్థానంలో విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు విద్యార్థినిలను శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఇంచార్జి పిడీ, అధ్యాపకులు బండ్ల భాస్కర్ ఇద్దరు విద్యార్థులు పోటీలో పాల్గొంటే ఇద్దరు విజయం సాధించారఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, జైపాల్ రెడ్డి, ప్రమోద్, బాలకృష్ణ రెడ్డి, జయశీల, నర్సయ్య, అనిల్, తిరుపతి, సుమన్, ప్రవీణ్, దీక్షిత లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జిల్లా విద్యాధికారిచే టిఎస్ యూటీఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టి ఏస్ యూ టీఫ్ క్యాలెండరు ఆవిష్కరణ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి కె. రాము ఆవిష్కరణ చేశారు. కార్యక్రమం లో భాగంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పేద విద్యార్థులకు విద్య ఫలాలు అందేలా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తున్నదని, మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నదన్నారు. జిల్లాలోని విద్యార్థులందరికి నాణ్యమైన విద్య అందించే భాద్యత ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులపై ఉన్నదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, డా. టి. శ్రీనివాస్, సుశీల, ఓజ్జ శ్రీనివాస్,జయంత్ కుమార్ జిల్లా బాద్యులు, మండల బాద్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన విజయవంతం చేయండి

ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

ఎమ్మార్పీఎస్ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



హైదరాబాద్ లో ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు వేల గొంతుకలతో మాదిగల గుండె చప్పుడు వినిపిస్తామని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు జగిత్యాల పట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటం సాగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు తమ పోరాటం సాగిస్తామన్నారు. మాదిగల అస్తిత్వం కోసం ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జగిత్యాల నియోజకవర్గం మాదిగ,మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గం ఇంచార్జ్ చిర్ర లక్ష్మణ్ జగిత్యాల నియోజకవర్గ కో కన్వీనర్ పొడేటి సునీల్, రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బుల వేణుగోపాల్, టౌన్ గౌరవ అధ్యక్షులు సంగెపు ముత్తు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆదాయం రూ. 17వేలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం రోజు రూ.17,050/ ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహన అధికారి కాంతారెడ్డి తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ వెల్లుల్ల గ్రామ ఎల్లమ్మ దేవాలయము లో దేవాదాయ శాఖ వారి ఆధీనంలో అమ్మవారి వివిధ సేవా టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం మొత్తం కలిపి రూ. 17,050/ వచ్చినట్లు, ఇట్టి దేవాలయంలో నిర్వహణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, దేవాదాయ శాఖ జగిత్యాల జిల్లా పర్యవేక్షకులు ఎం.రాజమోలి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ వివిధ ఆలయాల డిప్యుటేషన్ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ నిర్వాహన చేపట్టారు.

# రైతుల సంతోషం చూసి తట్టుకోలేకపోతున్నా బిఆర్ఎస్ పార్టీ

**రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త:




రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సంతోషంగా ఆనందంగా ఉంటే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు తట్టుకోలేక పోతున్నారని రైతు పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడానికి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షలు రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్ అందించడంతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా క్రింద అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేలకు పెంచుతున్నామని అన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను తీసుకుంటూ కొంతమంది రైతులు అమ్ముకు ప్రభుత్వం నుండి ఏమి రాలేదని టీఆర్ఎస్ పార్టీతో కలిసి అవమాన తలమన్నారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన రైతుల వివరాలను త్వ రలో ప్రతి గ్రామ పంచాయతీలో రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, పెట్టుబడి సహాయం, రైతులు వివరాలు తెలిపే విధంగా బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కేబుల్ ఛానల్ లో సామాజిక మీడియా ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రూ రమ సురేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ మస్కుల సురేందర్ రెడ్డి, శశి భూషణ్ కాచే, పర్కేవెన మోహన యాదవ్ తో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి మరమ్మత్తు పనులు త్వరితగతిని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని ప్రభాతవార్త:



మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతి పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంతృప్తి వ్యక్తం చేశారు.మంగళవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆసుపత్రిలో చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతిని పరిశీలించారు. ఆసుపత్రి మరమ్మత్తు పనుల కోసం కలెక్టరేట్ నిధుల నుంచి ఆసుపత్రికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారు. ఆ నిధులను వినియోగిస్తూ జిల్లా ఆసుపత్రిలో 3 వార్డులలో మరమ్మత్తు పనులు చేపట్టగా 2 వార్డులలో పనులు పూర్తి అయ్యాయని, 3వ వార్డులో పెయింటింగ్ పని జరుగుతుందని, 5 రోజులలో ఆ పనులు సైతం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మెడికల్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గణపతి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## రామగిరి ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని అన్ని విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి ప్రతిరోజు ఎంతమంది లేబర్ వస్తున్నారు, గ్రామాలలోని నర్సరీలలో బ్యాక్ ఫీలింగ్ ఎంతవరకు పూర్తయింది, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతి సంబంధిత అంశాలను ఆరా తీసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మెడికల్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గణపతి,ఎంపీడీవో శైలజా రాణి, సుపరిండెంట్ ఉమేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి జిల్లెల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు గడ్డం రాజేశం కూతురు సంధ్య ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మంగళవారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మాజీ ఉప సర్పంచ్ జన్నె శ్రీకాంత్, చొప్పరి శ్రీకాంత్, గడ్డం శంకర్, గడ్డం గ ట్టయ్య, జన్నె రాజేందర్ కాంగ్రెస్ నాయకులున్నారు.

## సీట్ల భర్తీకి ప్రవేశ అర్హత పరీక్ష

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని దరియాపూర్ ఆదర్శ పాఠశాలలో ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు ఏప్రిల్ 13వ తేదీ నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో చేరటానికి, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యిందని తెలిపారు. ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని, ఎస్సీ, ఎస్టీ, బిసి ఇతర వర్గాలకు చెందిన వారికి రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. మొదటగా స్థానిక మండల వాసులకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని, మిగిలిన ఖాళీలను స్థానికేతరులకు కేటాయిస్తామని తెలిపారు. ఉన్నత అర్హత, అనుభవం కలిగిన అధ్యాపక బృందం విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ

మంథని ప్రభాతవా ర్త



మంథని ప్రథమ శాసన సభ్యులు దివంగత గులకోట శ్రీరాములు కోడలు రాదమ్మ కీ.శే.గులుకోట శ్రీనివాసులు న్యాయవాది సతీమణి ఇటీవల మృతిచెదగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి, శశి భూషణ్ కాచే తదితరులు ఉన్నారు

మంథని వార్త

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త :



దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఉపకరణాలను మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మంత్రులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరా లలో ఎవరికైనా దివ్యాం గులకు ఉపకరణాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లప్పుడు ఉండగా ఉంటుందని వారికి కావాల్సిన అవసరాలు ఎప్పటికప్పుడు తీరుస్తుంది అని అన్నారు. సంబంధిత అధికారులు దివ్యాంగుల విషయంలో అనుకూలంగా ఉండాలంటే ఆయన అన్నారు. మంజూరు అయిన ఉపకరణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ, డి డబ్ల్యు ఓ వేణుగోపాలరావు, ఆర్డిఓ సురేష్, తాసిల్దార్ రాజయ్య, సిడిపిఓ పుష్పలతతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పాఠశాల నిర్వహణను అభినందించిన డబ్ల్యుఓ

మంథని ప్రభాతవార్త :



అంగన్వాడి పాఠశాల లు అందరికీ ఆదర్శంగా ఉండాలని ఇక్కడికి వచ్చే చిన్నారులను తల్లిదండ్రులు మరిపించే విధంగా చూసుకోవాలని డి డబ్ల్యు ఓ వేణుగోపాలరావు అన్నారు. మంగళవారం మంథని పట్ట ణంలోని 16వ అంగన్వాడి సెంటర్ ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ లో నడుస్తున్న ప్రీస్కూల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాన్ని అందంగా ఉంచటం పట్ల ఆయన టీచర్ ను అభినందించారు. వదిలి పట్టణంలోని అంగన్వాడి కేంద్రాలు అన్ని ఇదేవిధంగా ఉండేలా చూసుకో వాలని ఆయన అన్నారు. అంగన్వాడి సెంటర్ల పనితీరు పైన ఎప్పటి కప్పుడు సూపర్వై జర్లు దృష్టి సారించాలని సూచించారు. ఆయన వెంట సూపర్వైజర్ స్వప్న ఉన్నారు.

## విద్యార్థులకు 85స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేసిన ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల ప్రభాతవార్త :



ఓదెల మండలం నాంసాని పల్లి గ్రామంలో మంగళ వారం ప్రాథమిక పాఠశా లలో 85 మంది విద్యా ర్థులకు యువ నాయకుడు ఈరవేణి శ్రీకాంత్ తన జన్మదిన సందర్భంగా స్పోర్ట్స్ డ్రెస్ లు బహుకరణ చేయగా ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేసినారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు శ్రీకాంత్ తన జన్మదిన సందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు అందజేయడం అభినందనీయమని అన్నారు. యువకులు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ అందరికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవివో వై రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమసాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,బీటీ పి.సునీత, నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ తో కలిసి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్ అండ్ బీ రోడ్లు, పంచాయతీ రోడ్ల వద్ద ఉన్న , మున్సిపాలిటీ పరిధిలో గల ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించాలని, రోడ్లమీద వాహనాలు పార్కింగ్ చేయకుండా తగు చర్యలు చేపట్టాలని చూడు అధికారులను ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డు ల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేనందున అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ స్థలాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు.ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలన్నారు. అవసరమైన చోట డివైడర్లు స్పీడ్ బ్రేకర్లు,స్పీడ్ కంట్రోల్ లైట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. సరుకు రవాణా వాహనాలు ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలన్నారు జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ప్రతి వారం ఒకరు చనిపోతున్నారని, దిని నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచిస్తూ జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే తంగళ్ళపల్లి, తిప్పాపూర్ శ్రీ రోడ్, గంభీరావుపేట, కోనరావుపేట ముస్తాబాద్, చందుర్తి, బోయినపల్లి, కోదురుపాక జంక్షన్ వంటి 13 ప్రదేశాల్లో బ్లాక్ స్పాట్ లకు గుర్తించి అక్కడ రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా ప్రమాద నివారణ చర్యలు సూచించే గోడ ప్రతులు, పోస్టర్లను ఆవిష్కరించినారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, ఆర్ అండ్ బీ. ఈ.ఈ. వెంకట రమణయ్య , మున్సిపల్ కమిషనర్లు, లావణ్య,అన్వేష్, పి.ఆర్.ఈఈ సుదర్శన్ రెడ్డి , జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పంచాక్షరి, ఆర్.టి.సి. డి.ఎంలు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ,డైరీ ఆవిష్కరణ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారంలో డిటిఎఫ్ 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి , మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డిలు మంగళవారం ఆవిష్కరించారు . రాష్ట్ర కౌన్సిలర్ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతన పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని , పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు .గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ , మెడికల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను , శ్రీనివాస్ , ఆనంద్ కుమార్ దావీద్, సురేష్ , సంజీవ్,శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణం 6వ వార్డ్ లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళా బృందం చే కళా ప్రదర్శన నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వాహనాలు నడిపేవారు రహదారి నియమ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా సహకరించాలన్నారు. బైక్ పైన వెళ్ళేటప్పుడు హెల్మెట్ దారణ నిండు జీవితానికి రక్షణా అంటూ కారు వ్యాను బస్సు లాంటి వాహనాల డ్రైవింగ్ చేయునపుడు సీటు బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. రాంగ్ రూట్ లో వెళ్ళిన మద్యం తాగి వాహనాలు నడిపినా అతి వేగంగ ప్రమాదకర డ్రైవింగ్ చేసినా జరిమానాలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడుతుంది అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారి తల్లి తండ్రుల పైన కేసులు అవుతాయని రహదారి చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటిస్తు మన ప్రాణ రక్షణగా సురక్షిత ప్రయాణం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆదర్శంగా నిలవాలని పట్టణ ప్రజలకు అర్థమయ్యే విధంగా పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమములో వార్డ్ కౌన్సిలర్ గుండ్లపల్లి రామనుజం, వేముల మార్కండేయులు గుండ్లపల్లి గౌతమ్ సాంస్కృతిక కళాకారులు శ్రీరాముల రామచంద్రం గడ్డం శ్రీనివాస్ గుగ్గిల్ల పర్శరాములు , వంతడుపుల గణేశ్ వార్డు ప్రజలు ప్రజలు పాల్గొన్నారు

## సోషల్ టాలెంట్‌లో దమ్మన్నపేట విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని విష్ణు ప్రియ సోషల్ టాలెంట్ లో రాష్ట్రస్థాయికి ఎంపికయింది. సిరిసిల్ల జిల్లా స్థాయిలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్టులో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీలత మంగళవారం తెలిపారు. జనవరి 21 న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి దమ్మన్నపేట విద్యార్థిని విష్ణు ప్రియ పాల్గొనున్నట్లు తెలిపారు. సోషల్ టాలెంట్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిని ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు సుమలత, చంద్రశేఖర్, బాబు జాన్, శ్రీనివాస్, రేణుక, సుహాసిని, నరేష్, ఆనంద్ లు ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించారు.

## అనంతారంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:

మండలంలోని అనంతారం గ్రామంలో మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్ బొల్లం రేణుకవెంకటేశం గృహంలో అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు.గురు స్వాములు ఎర్రోజు గోపాల్ చారి, రఘు స్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ జరిగింది . స్వామియే శరణం అయ్యప్ప,శరణం శరణం అయ్యప్ప,స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో అనంతారంలో మార్మోగింది.ఈ మహా పడిపూజ కు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

తంగళ్ళపల్లి, జనవరి 7,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రం రాజాప్రపుల్ల రెడ్డి ఫంక్షన్ హాల్లో కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు,అధికారులు నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ కొండంత అండగా నిలిచిందని పేర్కొన్నారు.సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి లకు లబ్దిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు, ఏఎంసి ఛైర్మన్ స్వరూప,వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, తహసీల్దార్ జయంత్,డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు..

## ఫ్లెక్సీల చించివేతపై ఎమ్మార్పీఎస్ నాయకుల ఆందోళన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

నూతన సంవత్సర, సంక్రాంతి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీలు చించివేతపై ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం రాత్రి ఆందోళనకు దిగారు. ఫ్లెక్సీల చించివేత నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. స్థానిక గాంధీ చౌక్ ఆవరణలోని పంచాయతీ కాంప్లెక్స్ భవనంపై కట్టిన మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీలు గుర్తుతెలియని దుండగులు చించి వేయడంపై పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడు రోజుల క్రితం భవనంపై ఫ్లెక్సీలు కట్టగా కొంతమంది దుండగులు కక్షపూరితంగా ఫ్లెక్సీలను చించి వేశారని ఆరోపించారు. అందుకు నిరసనగా బుధవారము మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను శాంతింప చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు ఫ్లెక్సీల చించివేతపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రోళ్ల శంకర్, తిరుపతి, పరశురాములు, నరేష్, శ్రీహరి, దేవయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. జాతి నాయకులు మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీలు చించి వేయడాన్ని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మంగలి చంద్రమౌళి తీవ్రంగా ఖండించారు. చించివేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మానసిక వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మానసిక వ్యాధుల నిర్మూల నపై గంభీరావుపేట మండలం నర్మాల గురుకుల సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ప్రముఖ సైకియాట్రిస్ట్ ప్రవీణ్ కుమార్ ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మానసిక వ్యాధులు అందుకు తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స పై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సృజన వైద్యులు ప్రవీణ్ కుమార్ ,సిహెచ్ ఓ రమేష్ లతోపాటు వైద్య సిబ్బంది విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల పట్ల ప్రేమ చూపాలి

## కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్,ప్రభాతవార్త: బాలల పట్ల ప్రేమ, వాత్సల్యం చూపాలని, పని నుండి విముక్తి కల్పించి బడిలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ లో భాగంగా అన్ని పని ప్రదేశాలలో బాల బాలికలను గుర్తించాలని,వారికి పని నుండి విముక్తి కల్పించాలని అన్నారు. జిల్లాలోని చిన్న పరిశ్రమలు, హోటళ్ళు ఇటుక బట్టీలు, క్వారీలు తదితర ప్రదేశాల్లో శిశు సంక్షేమ, కార్మిక శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని అన్నారు. ముఖ్యంగా గృహ కార్మికులుగా పిల్లలను నియమించుకుంటున్నారని, నివాస ప్రాంతాల్లోనూ, అపార్ట్మెంట్లలోనూ తనిఖీలు చేపట్టాలన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, పోలీసు, కార్మిక శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో పని నుండి విముక్తి కల్పించిన పిల్లలు ప్రస్తుతం ఎటువంటి స్థితిలో ఉన్నారో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బాల కార్మికులుగా ఉన్న కొంతమంది పలు సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని,వారిని గుర్తించి పని నుండి విముక్తి కల్పించేందుకు తగిన చర్య తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు శోభారాణి మాట్లాడుతూ రేపటి తరం బాగుండాలంటే బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు. హోమ్ ఫుడ్ పనుల్లో బాలలను చేర్చుకుంటున్నారని, అధికారులు సమన్వయంతో పనిచేసి వారికి విముక్తి కల్పించాలని కోరారు. అనంతరం ఆపరేషన్ స్మైల్ కు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్,రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డి సి ఎల్ సామ్యూల్, సిఐ రవీందర్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డీఈఓ జనార్ధన్, డిసిపిఓ పర్వీన్, సిడిపిఓలు పాల్గొన్నారు.



## రోడ్డుప్రమాదాల నివారణకు అవగాహన

తిమ్మాపూర్, ప్రభాతవార్త: నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పిల్లలనుంచే అవగాహన కల్పించేలా కరీంనగర్ ఉప రవాణా శాఖ డి.టి.సి. పెద్ది పురుషోత్తం ఆదేశానుసారం మంగళవారం పిల్లలకు ట్రాఫిక్ సిగ్నల్ పాటలను చెప్పారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి కాలనీలో గల సెయింట్ ఆంథోనిస్ పాఠశాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు 36వ మాసోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డి టి ఓ శ్రీకాంత్ చక్రవర్తి మాట్లాడుతూ నిత్యం తమ తండ్రి హెల్మెట్ పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని పిల్లలు సూచించినప్పుడే ప్రమాదాలు జరగకుండా క్షేమంగా గమ్యానికి చేరుకోగలుగుతారని అన్నారు. పిల్లలు కూడా చిన్నప్పటినుంచి ట్రాఫిక్ రూల్స్ తెలుసుకొని ఉంటే భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా తమ వంతు కృషి చేయవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులకు రోడ్డుపై డ్రైవ్ చేసినప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్ పై పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీవో విజయపాల్ రెడ్డి, ఎంవీఐ రవికుమార్, ఏ ఎం వి ఐ హరిత యాదవ్,స్కూల్ ప్రిన్సిపాల్ రంజిత్ రెడ్డి టీచర్ తిరుపతి, సిబ్బంది శ్రీనివాస్,గౌస్ పాషా,రాంకి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





## తిమ్మాపూర్‌లో రైతు నేస్తం

తిమ్మాపూర్, ప్రభాతవార్త: తిమ్మాపూర్ మండల కేంద్రం లోని రైతువేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని వ్యవసాయ కమిషనర్ కార్యాలయం, ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి జె. సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఉదయం 9 గంటల నుండి 11:30 వరకు నిర్వహిస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమానికి కరీంనగర్ వ్యవసాయ పరిశోదన కేంద్రం శాస్త్రవేత్త మంజు హాజరై మాట్లాడుతుమొక్క జొన్న పంటలో అధిక దిగుబడులు సాధించటానికి సలహాలు సూచనలు ఇచ్చారు. మొగిలిపాలెం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు మోరపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ దుక్కి దున్నకుండా మొక్క సాగు, చీడపిడల నివారణ కు సంబంధించి తన అనుభవాలను వివరించారు ఈ కార్యక్రమం లో మండలం వ్యవసాయ అధికారి జె. సురేందర్,టి. రమ్య, ఈ ఓ లు పూర్ణ, టి. పున్నంచందర్, జి. ప్రవీణ్, డి. భావన, డి. అర్చన,కె. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## దేవంపల్లిలో చెక్కులు పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని దేవంపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నేతలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ ప్రధానకార్యదర్శి వరహాల చారి, గ్రామశాఖ అధ్యక్షుడు టేకుమల్ల అంజయ్య మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ కృషితో మంజూరు కాగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుకుంట పర్శరాములు, రేణుకుంట రాకేష్, బోయిని మల్లయ్య, మేరుగు అంబయ్య పాల్గొన్నారు.

# కరీంనగర్ డెయిరీ పడిలేచిన కెరటం

## డెయిరీపై అసత్య ప్రచారాలు చెయ్యద్దు

## లక్ష రైతు కుటుంబాలు డెయిరీపై ఆధారపడ్డాయి

## చైర్మన్ చలిమెడ రాజేశ్వర్ రావు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:కరీంనగర్ డెయిరీ పడిలేచిన కెరటం అని, ఎవరికి ఎటువంటి హాని కలుగకుండా ఉండేందుకు, అన్ని రకాల సాంకేతిక పరిజ్ఞానం కరీంనగర్ డెయిరీలో వాడుతున్నామని చైర్మన్ చలిమెడ రాజేశ్వర్ రావు స్పష్టం చేశారు.ఏ ఒక్కరికో చెందిన డెయిరీ కాదన్నారు.లక్ష మంది రైతు కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. 1971 లో కరీంనగర్ డెయిరీ స్థాపన జరిగిందన్నారు..మంగళవారం కరీంనగర్ పద్మనగర్ లోని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన మాట్లాడారు.డెయిరీ ఆరంభంలో బాగానే నడిచినా,ఆ తదుపరి నష్టాల బాటలో నడిచిందన్నారు.1998 కి ముందు కరీంనగర్ డెయిరీ, రాష్ట్ర ప్రభుత్వ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య ఆధ్వర్యంలో నడువగా ఆ సమయంలో ఆనాటి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో రోజుకు 12 వేల లీటర్ల పాల సేకరణ జరిగితే,కేవలం నాలుగువేల లీటర్ల విక్రయాలు జరిగేవన్నారు. అనుకున్న మేరకు పాల సేకరణ లేకపోవడం,సేకరించిన పాలు తగినంతగా విక్రయాలు లేక, డెయిరీ నెత్తిన భారం పడిందన్నారు. ఓ దశలో నెలకు రూ. 30 లక్షల అదనపు భారంతో నష్టాల బాట పట్టిందని తెలిపారు. అటువంటి డెయిరీలో అనేక మార్పులు తెచ్చి, దాదాపు 55కు పైగా సంక్షేమ పథకాలు అమలుచేసి, రాష్ట్రంలో ప్రస్తుతం నంబర్ వన్ స్థానంలో నిలబెట్టమన్నారు. ఈ స్థానంకు చేరుకోవడానికి మా ఒక్కరి కృషి మాత్రమే ఉందని మేము ఏనాడు చెప్పలేదన్నారు.రాజకీయ పార్టీలకు అతీతంగా జిల్లా ప్రజాప్రతినిధులు సహకరించి, అధికారులు ప్రోత్సహించారన్నారు. ముఖ్యంగా డెయిరీ పరిధిలోని లక్ష మంది రైతులు, ఈ డెయిరీ నమ్ముకొని ముందుకు నడిపిస్తున్నారని చెప్పారు. వారి సహకారం, ప్రోత్సాహం వల్ల డెయిరీ ఈ రోజు నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు.. అదేవిధంగా వినియోగదారుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోందన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన పాలను, అందుకు సంబంధించిన వివిధ రకాల ప్రొడక్టును అందిస్తూ, నమ్మకాన్ని రోజు రోజుకు పెంచుకుంటున్నామని తెలిపారు. ఒకనాడు 12 వేల లీటర్ల పాల సేకరణ జరిగిన డెయిరీలో ఈ రోజు రోజుకు 1.80 లక్షల పాల లీటర్ల సేకరణ జరుగుతుందన్నారు. అలాగే 1.04 లక్షల లీటర్ల పాల విక్రయాలు జరుగుతున్నాయన్నారు. వివిధ రకాల ప్రొడక్టు తయారు చేయడానికి దాదాపు 40 వేల లీటర్ల పాలు అవసరం పడుతున్నాయని చెప్పారు. దాదాపు ఇంకా 30 వేల లీటర్లను పౌడర్ తయారు చేయడానికి చిత్తూర్ కు పంపాల్సిన పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో ఏ డెయిరీకి లేని ఆదరణ కరీంనగర్ డెయిరీకి ఉందని గర్వంగా చెప్పుకోవచ్చున్నారు. ఇదంతా రైతులు, వినియోగదారులు, ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారం వల్ల జరుగుతుందన్నారు. డెయిరీకి అండగా నిలుస్తున్న రైతులకు, అభిమానిస్తున్న వినియోగదారులకు, సహ కరిస్తున్న ప్రజా ప్రతినిధులు,




అధికారులకు, మా పాలకవర్గ సభ్యులందరికి పేరు పేరున నూతన సంవత్సర శుభాకాంక్షలు, అలాగే అడ్వాన్స్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

**కుట్రలు జరుగుతున్నాయి:** లక్ష మంది రైతు కుటుంబాలకు సంబంధించిన డెయిరీని దెబ్బ తీయడానికి కొన్ని కుట్రలు జరుగుతున్నట్లుగా ఇటీవల జరుగుతున్న పరిణామాలను బట్టి మాకు అర్థమవుతుందన్నారు. డెయిరీని అబాసుపాలు చేయడానికి కొంతమంది పనిగట్టుకొని చేస్తున్న విమర్శలపై మేము స్పందించాలని ముందుగా అనుకోలేదు,కాని వినియోగదారుల, రైతుల కోరిక మేరకు వస్తున్న ఆరోపణల్లో నిజానిజాలను వివరించేందుకు పూర్తి వివరాలను అందరికి చెప్తున్నమని తెలిపారు. డెయిరీపై కొంత మంది పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేశారన్నారు.డెయిరీ వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతాలు దెబ్బతింటున్నాయని, కెమికల్ కలుపుతున్నారని, టి.డి. యస్. పెరుగుతుందని ఫిర్యాదు చేశారన్నారు.వాటిని మేము స్వాగతిస్తున్నాం, నిబంధనలకు అనుగుణంగా చట్టబద్ధమైన సంస్థలకు ఫిర్యాదు చేసుకునే హక్కు ఎవరికైనా ఉంటుందన్నారు.వాటిని మేము కాదనలేం,ఆ ఫిర్యాదుల ఆధారంగా సంబంధిత అధికారులు వస్తే, మేము తీసుకుంటున్న జాగ్రత్తలను వివరిస్తామని చెప్పరు. కాని కొంతమంది మాత్రం ఆధారం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరీంనగర్ డెయిరీ పాలలో నీళ్ళు కలుపుతున్నారని, డెయిరీ నుంచి విష పదార్థాలు విడుదల అవుతున్నాయని, తద్వారా చుట్టు ప్రక్కల కాలనీల్లో చర్మవ్యాధులు వస్తున్నాయని, పిల్లలు వికలాంగులుగా పుడుతారంటూ రకరకాలుగా విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష మంది రైతు కుటుంబాలకు చెందిందన్న విషయాన్ని విస్మరించి,చేస్తున్న ఆరోపణలు చూస్తే బాధ కలుగుతోందన్నారు.గత రెండు మూడు నెలలుగా వస్తున్న విమర్శలు చూస్తే, వారి స్వార్థ ప్రయోజనాల కోసం డెయిరీని అబాసు పాలు చేయాలని కొంత మంది ప్రయత్నం చేస్తున్నట్లుగా స్పష్టమవుతోందన్నారు. కొంతమంది ప్రైవేట్ డెయిరీలతో ఒప్పందాలు చేసుకొని,వారి పాల విక్రయాలు పెరిగేందుకు సహకరిస్తామని చెప్పి, కరీంనగర్ డెయిరీ సేల్స్ తగ్గించేందుకు విమర్శలు చేస్తున్నారని, అనుమానం ఉందన్నారు. అలాగే చట్టబద్ధంగా పొల్యూషన్ కంట్రోల్ లాంటి అధికారులకు ఫిర్యాదు చేయడాన్ని మేము ఏనాడు వ్యతిరేకించలేదన్నారు. ఇటీవల పొల్యూషన్ కంట్రోల్ అధికారులు రెండు సార్లు వచ్చి డెయిరీని పరిశీలించి వెళ్ళిపోయారన్నారు. చిన్న, చిన్న సూచనలు చేస్తే వాటిని కూడా పూర్తిచేసమన్నారు.డెయిరీని విజయవంతంగా నడిపిస్తున్నామని చెప్పరు..నిజంగానే ఏదైనా లోపాలు ఉంటే పొల్యుషన్ కంట్రోల్ బోర్డు చర్యలు తీసుకుంటుంది కదా అని ప్రశ్నించారు.. ప్రజలు ఒక సారి నిశితంగా గమనించాలని పాలకవర్గం నుంచి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. డెయిరీ చుట్టు ప్రక్కల ప్రాంతాలకు ఎటువంటి హాని లేకుండా అన్ని రకాల చర్యలు మేం తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు పాలు తాగుతారు,ప్రజల ఆరోగ్యానికి ఎటువంటి హానికరం చేసే, కెమికల్స్ కానీ రసాయణ పదార్థాలు మేము వినియోగించన్నారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతులతో శాస్త్రీయంగా పర్యావరణానికి ఎటువంటి హాని లేకుండా పాలు, పాలపదార్థాలు ప్రాసెస్ చేస్తున్నామని వివరించారు.బాయిల్ చిమ్నీ ద్వారా బూడిద పైకి వస్తుందని, పొగ వ్యాప్తి జరుగుతుందని చేసిన ఆరోపణ కరెక్టు కాదన్నారు. పాలు, ఇతర పదార్థాల తయారీ ప్రాసెస్ నిమిత్తం వినియోగించే నీటిని ఎంప్లుయెంట్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (నిగిశి) ద్వారా శుద్ధిచేస్తూ తిరిగి డెయిరీ అవసరాలకు వినియోగిస్తున్నామని చెప్పరు. ఏలాంటి గ్రౌండ్ వాటర్ పొల్యూషన్ ఉండదన్నారు.ఒక భయానక వాతావరణం సృష్టించే విధంగా కొంత మంది విమర్శలు చేస్తున్నారని,వారే సైంటిస్టుల్లా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఒక్క విషయం ఈ సందర్భంగా చెప్పక తప్పడంలేదు,హైదరాబాద్ సిటీ సెంటర్లోని లాలపేటలో అతి పెద్ద విజయ డెయిరీ ఉంది,హాయత్నగర్లోని మదర్ డెయిరీ, (నల్లగొండ రంగారెడ్డి మిల్క్ యూనియన్), బెంగుళూర్లో నందిని డెయిరీ లాంటి డెయిరీలు సిటి మధ్యలో ఉన్నాయన్నారు.నిజంగానే చర్మ వ్యాధులు వస్తే అక్కడ కూడా వస్తాయి కదా అని అడిగారు. ఎక్కడ లేని చర్మవ్యాధులు కరీంనగర్లో ఏలా వస్తాయి ? శాస్త్రీయంగా చూసిన ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారం, దయచేసి ఇటువంటి ఆరోపణలు చేయవద్దని వారికి విజ్ఞప్తి చేస్తున్నామనీ అన్నారు. అసత్య ప్రచారాల వల్ల సేల్స్ తగ్గితే, దాని ప్రభావం తిరిగి రైతు కుటుంబాలపై పడుతుందన్నారు. వినియోగదారులెవ్వరూ ఈ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరుతున్నామని అన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్,ప్రభాతవార్త:విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించేతత్వం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులపై ఉందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో (జనగాం, వనపర్తి, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లో జరిగిన) ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రతిభ కనబరిచిన నగరంలోని ఓ ప్రైవేట్ హై స్కూల్ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గత నెల 14 నుంచి 16 తేదీల్లో ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో ప్రైవేటు పాఠశాలల విభాగంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. మూఢనమ్మకాల నిర్మూలనతోపాటు విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి, అభిరుచి, విశ్వాసం కలిగేలా జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని కొనియాడారు. మూడేళ్లుగా రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో ప్రతిభ కనబరిస్తున్నందుకు విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సైతం చదువుతోపాటు అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు జన్య ఫౌండేషన్, ప్రైవేట్ పాఠశాలలతో ఎంఓయు కుదుర్చుకుంటున్నట్లు వివరించారు. సైన్స్ ఒక సబ్జెక్టు మాత్రమే కాదని.. మన జీవన విధానంలో సైన్స్ ను ఒక భాగం చేసుకుంటే మనకు ఆర్థికపరంగా అనారోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉంటాయన్నారు. జన్య ఫౌండేషన్ సాయంతో ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో విద్యార్థులకు ఎంత విస్తీర్ణంలో ఏ విత్తనాలు నాటాలి.. మట్టి పరీక్ష, విత్తనాల ఎంపిక తదితర అంశాలపై బాల్య దశ నుంచే అవగాహన కలుగుతుందన్నారు. జన్య ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలకు 150 సైన్స్ కిట్లు అందించిందని.. దీంతో విద్యార్థులు ప్రయోగాలు చేస్తున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని డీఈవోకు సూచించారు. అనంతరం శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. సైన్స్ ను ఫాలో అయితే విద్యార్థుల్లో క్రిటికల్, అనలైటికల్ థింకింగ్ పెరుగుతుందన్నారు. ప్రస్తుత ఆధునిక జీవితంలో సైన్స్ ఎన్నో స్టార్టప్పుల్లో, సాంకేతిక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు 30 రకాల స్కిల్స్ ను కలెక్టర్ ప్రవేశపెట్టారన్నారు. జనవిజ్ఞాన వేదిక ఏటా పాఠశాల, మండల స్థాయి, జిల్లాస్థాయిల్లో పోటీలు నిర్వహించి విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు (ఒక్కో పాఠశాలకు రెండు) చెకుముకి మ్యాగ్ జైన్లు ప్రతి నెల అందిస్తున్నట్లు డిఈఓ తెలిపారు. జన విజ్ఞాన వేదిక కమిటీ నాయకుడు మాట్లాడుతూ 1990 సైన్స్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సైన్స్ అంటే ప్రగతి అని, వెలుగు అని, సైన్స్ లేనిదే క్షణం గడవదన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకొని శాస్త్రవేత్తలుగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర్, మహేందర్, సి.రామరాజు, సంపతి రమేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యుడు ఆర్. వెంకటేశ్వరరావు, శంకర్, ఎన్. దేవేందర్, జి. అశోక్, రాజమోళి, శ్రీహరి, రత్నం గ్లోబల్ హై స్కూల్ చైర్మన్ రత్నమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## క్రీడాల్లో సత్తాచటిన ఎస్విజేసి ద్రోణాచార్యా విద్యార్థులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: 2024 డిసెంబర్ నెలలో చివరి వారం నుండి జనవరి మొదటి వారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడలు లీగ్‌లో నగరంలోని శ్రీవెంకటేశ్వర, ద్రోణాచార్య కళాశాల విద్యార్థులు పాల్గొని అత్యున్నత ప్రతిభ కనభరచారని స్కూల్ యాజమాన్యం మంగళవారం తెలిపింది. వివిధ ఆటల్లో పోటీ పడి ప్రథమ,ద్వితీయ బహుమతులు గెలుచుకున్నట్లు వెల్లడించారు.ఖోఖోలో మొదటి, కబడ్డీల్లో రెండవ వాలీబాల్లో మొదటి స్థానాలు గెలుచుకున్నట్లు తెలిపారు.100 మీటర్ల పరుగు పందెంలో శ్రీహరి, శిరిరడినాథ్, షేక్ అఫాన్. 200 మీటర్ల పరుగు పందెంలో ఎం సాయికృష్ణ, ఎస్ శివ ప్రసాద్ మొదటి, ద్వితీయకు బహుమతులను గెలుచుకున్నారు. కళాశాల యాజమాన్యం గెలుపొందిన విద్యార్థులను శాలువ మెమెంటోలతో సత్కరించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో ప్రతిభ కనబరిచి నందుకు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను, చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డిలు అభినందించారు.




## బిసి హాస్టల్లో ఫుడ్ పాయిజన్

### - 31 మందికి అస్వస్థత - విద్యార్థినులు అందరూ సురక్షితం



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ శర్మ నగర్‌లో గల మహాత్మ జ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్‌తో 31 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారిని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.31 మందిలో 23మంది హాస్పిటల్ నుండి డిశ్చార్జ కాగా మరో 8మందికి రాత్రి వరకు చికిత్స అందించి డిశ్చార్జ్ చేస్తామని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరారెడ్డి,విడుదల చేసిన హెల్త్ బులిటెన్ లో వెల్లడించారు.విరేచనాలు, వాంతులు,కడుపు నొప్పితో విద్యార్థినిలు హాస్పిటల్ లో అడ్మిట్ అయినట్లు ఆయన వివరించారు.ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం లేదని ఆయన తెలిపారు. దీంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.అసలు హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఎందుకు అయింది అనే వివరాలు తెలుసుకొని నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్,అధికారులను ఆదేశించినట్లుగా తెలుస్తోంది.

## కాంగ్రెస్ గుండాగిరి చేస్తోంది

### బిజెపి స్టేట్ ఆఫీస్ పై దాడిని ఖండిస్తున్నాం

### జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:రాష్ట్రంలో కాంగ్రెస్ గుండాగిరి మొదలు పెట్టిందని, బిజెపి స్టేట్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని కరీంనగర్ జిల్లా పార్టీ పక్షాన తీవ్రంగాఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ విస్మరించిందన్నారు.కేవలం రౌడీయిజాన్ని నమ్ముకొని దాడులు చేస్తుందన్నారు. ఆ దిశలోనే బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు రాళ్లు , కోడిగుడ్లతో దాడులు చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యవాదులు అందరూ ఇలాంటి దాడులను ఖండించాలన్నారు. దాడులు చేసిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ లు బిజెపి కార్యాలయంపై జరిగిన దాడికి సమాధానం చెప్పాలన్నారు.

## బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

### - లక్షా పదివేల రూపాయలు అందజేత



చిగురుమామిడి, ప్రభాతవార్త: చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దరిపల్లి రవి కుమార్ అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. మృతుడు రవి బాల్య స్నేహితులు, పదవ తరగతి బ్యాచ్ స్నేహితులందరూ కలిసి కట్టుగా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని తలచి తలో కొంత ఆత్మీయ ఆర్థిక సాయాన్ని కలెక్టర్ చేయగా వచ్చిన రూ :1,10,500 (ఒక లక్షా పది వేల ఐదు వందల రూపాయలు)ను సోమవారం రోజున రవికుమార్ కుటుంబానికి అందజేశారు. అట్టి ఆర్థిక మొత్తాన్ని రవి కుమార్తె దరిపెల్లి మహన్విత (4) పేరుమీద ప్రధానమంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేసినట్లు స్నేహితులు తెలిపారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ డిపాజిట్ చేయడం పట్ల రవి కుమార్ కుటుంబ సభ్యులు,గ్రామస్తులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కత్తుల ప్రశాంత్, పెండ్యాల కిరణ్, కానవేని జితేందర్, పోస్టుమాస్టర్ ఎమ్డి హైమత్, రవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోర్లా పడి రైతు దుర్మరణం



చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమా మిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన గంద్రత్ భీమయ్య (55) అనే రైతు తన వ్యవసాయ పనుల నిమిత్తం తీసుకువచ్చిన ట్రాక్టర్ డబ్బాను రేకొండ గ్రామ పరిధిలోని బండారిపల్లి కి చెందిన వెంకటయ్య అనే రైతుకు మంగళవారం రోజున అప్పగించి తిరిగి ట్రాక్టర్ ఇంజన్ తో రేకొండ కు వస్తుండగా శివారులోని రాయిని చెరువు మత్తడి వద్ద మార్గ మధ్యలో ప్రమాదవశత్తు అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో భీమయ్య ట్రాక్టర్ ఇంజన్ లో ఇరుక్కొని అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతి చెందినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. వీరు మాట్లాడుతూ ఇదే ట్రాక్టర్ పై కూర్చున్న (పక్క రాష్ట్రానికి చెందిన వలస వచ్చిన) మరో పిల్లాడికి కూడా త్రుటిలో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. ట్రాక్టర్ బోర్లా పడుతుండగా ట్రాక్టర్ పైనుంచి సదరు పిల్లవాడు చాక చక్యంగా దూకడంతో ప్రమాదం తప్పిందన్నారు. ఇట్టి ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతుడి కుటుంబ సభ్యుల నుంచి ఇప్పటివరకు దరఖాస్తు అందలేదని అన్నారు.

## పీవీ పుట్టిన గడ్డపై నవోదయ విద్యాలయం

### కరీంనగర్‌లో టెక్నికల్ యూనివర్సిటీని స్థాపించండి

### కేంద్ర విద్యాశాఖ మంత్రికి బండి సంజయ్ వినతి



కరీంనగర్,ప్రభాతవార్త:మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ పీవీ నర్సింహారావు జన్మించిన ˇవంగర్లలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.దీంతోపాటు సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోందని తెలిపారు. మంగళవారం బండి సంజయ్ న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడించారు. తెలంగాణలో కొత్తగా 18 జిల్లాల్లో నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందన్నారు. అయితే అందులో సిద్దిపేట జిల్లా అంశం ప్రస్తావన లేదన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని తన దృష్టికి ద్రుష్టికి తీసుకొచ్చారని సంజయ్ తెలిపారు.అందుకే సిద్దిపేటలోని హుస్నాబాద్ నియోజకవర్గం వంగరలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ కు విజ...ప్తి చేశానన్నారు.అదేవిధంగా తెలంగాణలోని ప్రతి జిల్లాలో నవోదయ విద్యాలయాన్న ఏర్పాటు చేయాలని,అందులో భాగంగా సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరినట్లు చెప్పారు.కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ప్రధానమంత్రి శ్రీ స్కీమ్ కింద స్థాపించాలని అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ స్కీం కింద ఎంపికైన ప్రతి పాఠశాలకు రూ.40 లక్షల చొప్పున నిధులు మంజూరవుతాయన్నారు.దీంతో ఆయా పాఠశాలలను సమగ్రాభివృద్ధి చేసే అవకాశం ఏర్పడనుందని వివరించారు. కరీంనగర్ జిల్లాలో టెక్నికల్ యూనివర్సిటీ స్థాపించాలని కోరుతూ కేంద్ర మంత్రికి మరో వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. తన పార్లమెంట్ నియోజకవర్గంలో నైపుణ్య అభివృద్ధి, టెక్నికల్ విద్యను ప్రోత్సహించడానికి యూనివర్సిటీ కీలకంగా మారుతుందన్నారు. అధునాతన విద్యాసంస్థల కొరతను తీర్చడం ద్వారా యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు అందించేందుకు దోహదపడుతుందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళనన్నారు. ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ ప్రాజెక్ట్ అత్యవసరమన్నారు. తాను ఇచ్చిన వినతి పట్ల సానుకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బండి సంజయ్ తెలిపారు..

# జర్నలిస్టు ముకేష్ చంద్రకర్ హత్య.. పిరికిపందల చర్య..

## దోషులను కఠినంగా శిక్షించాలి.. డిజెయూ డిమాండ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

భారత ప్రభుత్వం అణగారిన, ఆదివాసీ ప్రజల కోసం వారి దండకారణ్యంలో నివాసిస్తున్న ఆదివాసీలకు రోడ్డు రవాణా సౌకర్యం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చత్తీస్‌ఘడ్, బీజాపూర్ జిల్లాలో 126 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టగా, అధికారులు, నేతల కుమ్మక్కుతో నాణ్యతలేని పనులను ప్రభుత్వం పక్షాన, ప్రజల పక్షాన పత్రికల్లో, సామాజిక మాద్యమాల్లో వార్తలు వ్రాసినందుకు ఆదివాసీ బిడ్డ సీనియర్ జర్నలిస్టు ముకేష్ చంద్రకర్‌ను రోడ్డు కాంట్రాక్టర్లు ఇంటికి భోజనానికి పిలిచి, హృదయావిదారకంగా హత్య చేసి, సెప్టిక్ ట్యాంకులో పడవేయడం పిరికి పందల చర్య అని, దోషులను కఠినంగా శిక్షించాలని డెమోక్రటిక్ జర్నలిస్టు యూనియన్ (డిజెయూ) జాతీయ కమిటీ మంగళవారం తీవ్రంగా ఖండించింది. వాస్తవాలను వెలికితీసే జర్నలిస్టులను హత్యలతో, భౌతిక దాడులతో గురిచేయాలనుకోవడం అవినీతి పరుల ఆలోచనలు అవివేకమేనన్న నిజాన్ని గుర్తించుకోవాలని జర్నలిస్టు యూనియన్ గుర్తు చేసింది. గత 20 సంవత్సరాలుగా చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో గుర్తెరిగిన భాద్యత గల జర్నలిస్టుగా ముకేష్ చంద్రకర్, ఆ రాష్ట్ర జర్నలిస్టులతో పాటు వార్త కవరేజ్‌కు అక్కడికి వెళ్లే పక్క రాష్ట్రాల జర్నలిస్టులకు, పోలీసు యంత్రాంగానికి, అధికారులకు సుపరిచితుడైన వ్యక్తి చంద్రకర్. పోలీసులను, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులను పలుమార్లు దండకారణ్యంలో మావోయిస్టులను కిడ్నాప్ చేసినప్పుడు, ప్రజల పక్షాన, ప్రభుత్వం పక్షాన మావోయిస్టులతో చర్చలు జరిపి, పలువురి ప్రాణాలు కాపాడిన ముకేష్ చంద్రకర్‌ను రోడ్డు కాంట్రాక్టర్లు హత్య చేయడాన్ని యావత్తు భారతదేశంలోని జర్నలిస్టు సంఘాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయి. ఈ దారణంపై జాతీయ జర్నలిస్టు సంఘాలు భారత ప్రభుత్వంపై, చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజల పక్షాన.. పాలక ప్రభుత్వాల పక్షాన జర్నలిస్టులు లేకపోతే ఈ వ్యవస్థ అతలాకుతలం అయిపోతుందని, దోపిడిలకు నిలయంగా మారుతుందని జర్నలిస్టు సంఘాలు తేగేసి చెబుతున్నాయి. ముకేష్ చంద్రకర్ హత్య సంఘటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన నిర్ణయాలు తీసుకుని, విచారణను వేగవంతం చేయాలని, విచారణకు నిర్దిష్ట కాలపరిమితి విధించాలని, హతంకులను చట్టప్రకారంగా శిక్షించాలని డిజెయూ కో ఆర్డినేటర్స్ కోరిమి వెంకటస్వామి, పడాల తిరుపతిలు డిమాండ్ చేసారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల మీద జాతీయ స్థాయిలో రాష్ట్రాల స్థాయిలో ప్రత్యేక కమీషన్లు ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేసారు. ముకేష్ చంద్రకర్ కుటుంబానికి డిజేయూ జర్నలిస్టు సంఘాలు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ముకేష్ చంద్రకర్ గిరిజన సమస్యలపై ప్రత్యేక యూటుబ్ ఛానల్ " బస్తర్ జంక్షన్ " ను స్థాపించి, గిరిజన గూడల్లో తారురోడ్డును విద్యుత్ దీపాలను చూడని, ఆదివాసీ ప్రజలను భారత ప్రభుత్వానికి చూపించిన ఘనుడు బస్తర్ జంక్షన్ ఎడిటర్ ముకేష్ చంద్రకర్. బస్తర్ జంక్షన్ యూటుబ్ ఛానల్ చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బాగా ప్రజాధరణ పొందింది. జర్నలిస్టు చంద్రకర్ దారుణ హత్యను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ముక్త కంఠంతో ఖండించాలని డిజెయూ జర్నలిస్టు సంఘం విజ్ఞప్తి చేసింది.



## లక్ష డప్పులు.. వెయ్యి గొంతులతో మాదిగల సత్తా చాటి చూపుతాం..

### నియోజకవర్గ ఇంచార్జి ఆకినపల్లి శీరిష..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

అణగారిన మాదిగల దాని ఉప కులాల వర్గీకరణ కోసం గత 30ఏళ్లుగా దేశంలోని అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల గడపలు తొక్కుతూ, ఎన్ని అవంతరాలు ఎదురైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి.. ఇంతింతై వటుడింతై ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సారధ్యంలో ముందుకు సాగిపోయింది. ఇప్పుడు ఆ మహానీయుని ఆధేశాల మేరకు, వెయ్యి గొంతులు.. లక్ష డప్పులు మహా కళాప్రదర్శన నిర్వహాణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎపూరి సోమన్న నేతృత్వంలో ఫిబ్రవరి 7 నాడు జరగబోయే, వెయ్యి గొంతులు.. లక్ష డప్పులు మహా కళాప్రదర్శన కార్యక్రమాన్ని ఆశేశంగా మాదిగలు తరలివచ్చి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆకినపల్లి శీరిష పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ఆశీస్సులతో నియోజకవర్గ ఇంచార్జిగా నియామకమైన విద్యావంతురాలైన శీరిష మాదిగలను ఏకీకృతం చేయడంలో ఇప్పటికే తలమునకలు అయింది. ఈ సందర్బంగా ఆకినపల్లి శీరిష మాట్లాడుతూ రాజ్యాంగంలో మాదిగలకు ఎ.బి.సి.డి. వర్గీకరణ జరిగినప్పుడే మాదిగ జాతికి న్యాయం జరుగుతుందని, ఆ హక్కుల సాధనకోసమే మొదటి సారి డప్పులు కొడుతున్నామని శీరిష తెగేసి చెప్పారు. ఎస్సిల వర్గీకరణ కోసం ఎమ్మార్పిఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల అలుపెరగని పోరాటం ఒక కొలిక్కి వచ్చిందని, ఆ జెండ పట్టుకుని మాదిగ కళానాయకులు కవాతుకు మద్దతుగా మాదిగలంతా గడప గడపకు కదలివచ్చి సహకరించాలని శీరిష విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలంత ఏ రాజకీయ పార్టీ అయిన రాజకీయ పార్టీలకు అతీతంగా మాదిగ జాతి మనుగడ కోసం అందరు ఒక తాటిపైకి వచ్చి, గ్రామ పంచాయతీ స్థాయి వార్డు మెంబర్ మొదలుకుని, పార్లమెంట్ సభ్యుని వరకు, అటెండర్ నుండి ఐఏఎస్ ఆఫీసర్ వరకు మనిషికి ఒక డప్పు చేత పట్టుకుని కదలిరావాలని నియోజకవర్గ ఇంచార్జి శీరిష పిలుపునిచ్చారు. వెయ్యి గొంతులు, లక్ష డప్పులు కళ ప్రదర్శన భారత జాతిని ఆలోచింపజేసే విధంగా ఉంటుందని శీరిష ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ, ఎపూరి సోమన్న, రామంచ భరత్, ఆకినపల్లి ప్రవీణ్‌లు ఉన్నారు.




## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని ఏఈఈ కి వినతి పత్రం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో యూటర్న్లు వల్ల అనేక మార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనీ, ఈ సమస్యను పరిష్కరించాలని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, హుజురాబాద్ ఆర్ అండ్ బి కార్యాలయంలో ఏఈఈ సాయి కృషి కి వినతి పత్రం సమర్పించారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సమస్య తీవ్రతను అధికారులకు వివరించారు. జమ్మికుంట నుండి హుజురాబాద్ రోడ్డుకు వెళ్లే దారిలో డివైడర్ కు సంబంధించి దగ్గర దగ్గరలో యూటర్న్ ఉండడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయనీ తెలిపారు. అదే విధంగా ఫంక్షన్ హాల్స్, మిల్లులు, బార్, హోటల్స్ లాంటివి రోడ్డును అనుకొని ఉన్నందున నిత్యం ఆ ప్రదేశంలో రద్దిగా ఉంటుందనీ, అక్కడ డివైడర్ తొలగించి ఉండడం వల్ల ఎవరికి వీలుగా వాళ్ళు వాహనాలతో రోడ్డు క్రాస్ చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాద సంఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయనీ ఈ ప్రమాదాల వల్ల కాలినడకన వెళ్లే వారికి కూడా భద్రత లేదని అధికారులకు తెలుపగా వెంటనే స్పందించిన అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యల తీవ్రతను పర్యవేక్షించడం జరిగింది. ఈ సమస్యపై యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కి ఫోన్ కాల్ ద్వారా వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి దానికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేయడానికి కృషి చేస్తానని చెప్పడం జరిగిందని తెలిపారు. అధికారులు ఈ సమస్య పట్ల వెంటనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, కార్యదర్శి ఏబుషి అజయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజకొమురయ్య, పచ్చిమట్ల భాను, జావిద్, విజయ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### -- మెప్మా పిడి వేణు మాధవ్

**జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాలలో ఆర్థికంగా బలోపేతం కావడానికి మహిళలు ఏర్పాటు చేసుకున్న యూనిట్లను మంగళ వారం మెప్మా పిడి వేణు మాధవ్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్



అయాజ్ లు సందర్శించారు. మహిళలు నెలకొల్పిన యూనిట్లను పరిశీలించి, యూనిట్ల లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే సదుద్దేశంతో మహిళలు వారు తీసుకున్న మహిళా సంఘాల రుణాల ద్వారా ఒక యూనిట్ ను ఏర్పాటు చేసుకొని, ఆ యూనిట్ నుండి ఆర్థికంగా ఎదగాలన్నారు. ముందుగా వీధి వ్యాపారులకు నిర్మించిన వెండింగ్ జోన్స్ ప్రదేశాలను సందర్శించారు. వీధి వ్యాపారుల క్యాంప్ ను పిడి వేణుమాధవ్ సందర్శించారు. వీధి వ్యాపారులు విధిగా లోన్ తీసుకొని కట్టుకోవాలని అన్నారు. వీధి వ్యాపారులు ఋణాలు తీసుకున్న మాదిరిగానే, ఇన్స్యూరెన్స్ కూడా విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మానస, డిఈఓ సతీష్, సిఎల్ అర్పిలు మంజుల, జ్యోతి, అర్పిలు విజయ, సరళ, అనూష, అభేద భాను, మాలతి, లత, షాహీన్ లతో పలువురు వీధి వ్యాపారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హైయ్యర్ పెన్షన్ ను వెంటనే ఇవ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయకు వినతి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల హైయ్యర్ పెన్షన్ ను వెంటనే విడుదల చేయాలని హుజురాబాద్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కరీంనగర్ లోని ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ..... పెన్షన్లు అందక రిటైర్డ్ ఉద్యోగులు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు. పెన్షన్ మంజూరు కోసం ఎదురుచూస్తూ మరణిస్తున్నారని, జబ్బులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వాపోయారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల బాధలు, అరణ్య రోదనగానే మిగిలిపోతున్నాయని వారన్నారు. ఈనెల చివరికల్లా అందరికీ పెన్షన్ అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తవుటం సంపత్, వెంకన్న, టీ. కనుకయ్య, ఈవీఆర్ నర్సయ్య, ఎం. నర్సింగం, ఏకే రెడ్డి, ఎన్. సత్యం, పీఆర్ మోళి, కే. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ నిధి రుణాలను వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలి

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :



స్త్రీ నిధి రుణాలను వినియోగించుకొని మహిళా సంఘం సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని పట్టణ ప్రాంతాలలో మొత్తం 213 మహిళా సమాఖ్యలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 6కోట్ల 11లక్షల రుణాలను స్త్రీ నిధి ద్వారా అందించడం జరిగిందని అన్నారు. రామగుండం పట్టణ సమాఖ్యలో 13 సంవత్సరాల తర్వాత స్త్రీ నిధి రుణాలు అందుబాటులో తెచ్చామని, రామగుండం సమాఖ్య సభ్యులందరూ రుణాలను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**3లక్షల సౌభాగ్య రుణంతో కిరాణ షాపు**

పెద్దపల్లి పట్టణ మహిళా సమాఖ్యలోని సిహెచ్ స్వతంత్ర భారతి స్త్రీ నిధి ద్వారా 3లక్షల రూపాయల సౌభాగ్య రుణం పొంది కిరాణ షాపు పెట్టుకున్నామని, కిరాణ షాపుతో జీవన విధానం మెరుగు పడిందని, తక్కువ వడ్డీకి రుణం మంజూరు చేసిన స్త్రీ నిధి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

**బోటిక్ అండ్ టైలరింగ్ జీవనోపాధి**

సుల్తానాబాద్ మహిళా పట్టణ సమాఖ్యకు చెందిన కొండా రాధా శ్రీనిధి సంస్థ ద్వారా మూడు లక్షల రూపాయల సౌభాగ్య రుణం పొంది బోటెక్ అండ్ టైలరింగ్ జీవనోపాధి పెట్టుకోవడం జరిగిందని, దీని వల్ల కుటుంబ ఆర్థిక అవసరాలు తీరుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

**13 సంవత్సరాల తర్వాత రామగుండం పట్టణ మహిళా సమాఖ్యలో స్త్రీ నిధి రుణాలు**

రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు లతా మోహన్ అధికారుల చొరవతో 13 సంవత్సరాల తరువాత ఈ ఆర్థిక సంవత్సరంలో స్త్రీ నిధి రుణాలు అందించడం ప్రారంభించారని, దీని వల్ల మైక్రో ఫైనాన్స్ సంస్థలకు రుణాల కోసం వెళ్లడం లేదని, అతి తక్కువ వడ్డీకి స్త్రీ నిధి రుణాలు లభించడం చాలా సంతోషంగా ఉందని, స్త్రీ నిధి రుణాలు అందించడంలో చొరవ చూపించిన అదనపు కలెక్టర్, ఇతర అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సహకార సంఘాలతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి

**సింగిల్ విండో గోదాములను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ప్రాథమిక సహకార సంఘాల తో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మంగళవారం మండలంలోని తొగర్రాయి సింగిల్ విండో సొసైటీ రాముని పల్లి, తొగర్రాయి గోదాములను రూర్బల్ నిధులు 80 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తయిన వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. సింగిల్ విండో అధ్యక్షురాలు కోట వీణ రాజ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘాలతో రైతులకు ఎరువులు, విత్తనాలు, పనిముట్లు సబ్సిడీలో ప్రభుత్వం అందిస్తుందని , రైతులు సంఘాలను ఎంత బలపరుచుకుంటే అంత ఆర్థికంగా ముందుకు కొనసాగుతారని ఎమ్మెల్యే సూచించారు. సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛమైన మినరల్ వాటర్ ను సరఫరా చేయడం అభినందనీయమని, సింగిల్ విండో లో రైతులు అనేకమంది రెండు లక్షల వరకు రుణమాఫీ పొంది మళ్లీ నూతనంగా రుణాలు తీసుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 74 శాతం మంది రైతులు ఇప్పటివరకు రుణమాఫీ పొందారని, రైతులు కటింగ్ లేకుండా ధాన్యాన్ని అమ్ముకున్నారని పేర్కొన్నారు. షుగర్ రైస్ సొసైటీకి చుట్టూ ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయాలని సొసైటీ అధ్యక్షురాలు కోటవీన ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించగా నిధులు మంజూరి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మద్దికుంట తొగర్రాయి అల్లీపూర్ రాముని పల్లి తదితర గ్రామాలను త్వరలో డబుల్ రోడ్ల నిర్మాణం నిధులు మంజూరు కి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సుల్తానాబాద్ సుద్దాల సొసైటీ చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, డిసిఓ శ్రీ మాల, సంఘం సీఈవో బొంగోని శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# పూర్తిస్థాయి రైతు బంధును వెంటనే అమలు చేయాలి

పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో సంవత్సరానికి 15 వేల రూపాయల రైతు భరోసా ను అమలు చేస్తామని చెప్పి మోసం చేయడమే కాకుండా గత రెండు పంటల రైతుబంధును ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పార్టీ వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాల నాయకులతో కలిసి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా తరలివెళ్లి పొలంలో రైతులు,రైతు కూలీలతో కలిసి నాటు వేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఒక మోసపూరితమైన ప్రభుత్వం, అబద్దాల హామీలతో గద్దె నెక్కి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అటు కర్ణాటకలోనూ,ఇటు తెలంగాణలో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని నడ్డి విరిచే కార్యక్రమం చేస్తుందన్నారు. మహారాష్ట్రలోను ఇదే దొంగ హామీలతో ఎన్నో రకాల మాయమాటలు చెప్పినా అక్కడి ప్రజలు వినకుండా తెలివితేటలతో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం జరిగింది.మన తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టే వరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమం చేస్తూనే ఉంటామని అన్నారు.గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో రైతే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఏ విధంగా ఉంటుందో చేతల్లో చూపించిన నాయకుడు మన కేసీఆర్,రైతుల పట్ల ప్రేమతో 24 గంటల విద్యుత్ సరఫరా,అన్ని రకాల పంటలకు సరిపడా సాగునీరు,రైతు బంధు,రైతు బీమా, ఈ విధంగా చెప్పుకుంటూ, లెక్కలేసుకుంటూ పోతే ఒక రోజు చెప్పినా సరిపోదు అని అన్నారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో విత్తనాలు కావాలన్నా యూరియా, పొటాషియం లాంటి ఎరువులు కావాలన్నా తిండి తిప్పలు లేకుండా క్యూ కట్టి,చివరికి చెప్పులు లైన్లో పెట్టి,రైతులు ఎరువులు తెచ్చుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీది.గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ పథకాలను మీరు రైతు బంధు పదివేలు ఇస్తున్నారు. మేం 15000 ఇస్తాం, మీరు రైతు బంధు రెండు పంటలకు ఇస్తున్నారు.మేము మూడు పంటలకు ఇస్తాం.రైతు బీమా తో పాటు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేస్తాం.రైతు కూలీలకు 12000 ఇస్తాం, రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఎన్ని ఎకరాల పంట వస్తే అన్ని ఎకరాల చొప్పున రైతుబంధు ఇస్తామని, నమ్మబలికి,మోసం చేసి ఇప్పుడున్న 2000 పెన్షన్లు,ఒక నెల ఆగితే నాలుగు వేలకు పెంచి ఇస్తాం అని,తెలంగాణ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని, ఉన్న పథకాలన్నింటినీ పెంచి ఇస్తామని,గద్దెనెక్కిన ప్రభుత్వం ఏడాది సమయం పూర్తయిన ఇంకా ఏం చేస్తున్నారని మంగళవారం రోజున తెలంగాణ రైతాంగం




తరపున,జూలపల్లి మండల ప్రజలందరి తరపున, ప్రతి ఆడబిడ్డకి ప్రతి రైతుకి,ప్రతి కర్షకునికి,కార్మికునికి, నిరుపేదలకు,అర్హులైన ప్రతి ఓటరు దేవుళ్ళకి సమాధానం చెప్పాలని తీవ్రంగా విమర్శించారు.ఆరు గ్యారంటీలను అమలు చేస్తానని మోసం చేసి,మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద 6 కేసులు పెట్టి ప్రశ్నించే గొంతును నొక్కాలని చేస్తున్నావ్. ఖబర్దార్.రేవంత్ రెడ్డి నిన్ను గద్దె దించే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని మరోసారి పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీసారపు వెంకటేశం,కూసుకుంట్ల రాంగోపాల్ రెడ్డి, తమ్మడవేణి మల్లేశం,కుంట రాజేశ్వర్ రెడ్డి,కత్తెర్ల శ్రీనివాస్ తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పొలగాని సతీష్, పూరెల్ల గంగయ్య గౌడ్,కొత్త శ్రీధర్,మెండ ఓదెలు,పాకుల అనిల్,బండి రాజిరెడ్డి,ముత్తు లింగం,మల్లెత్తుల కనుకయ్య,తొగరు శ్రీనివాస్, డైరెక్టర్ మల్లేశం,ఎండి అంకూస్,మేర శ్రీనివాస్, జెకె యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రభాకర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంథనికి చెందిన పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నల్లమాచు ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు. సోమ వారం రాష్ట్ర అధ్యక్షులు రాంమోహన్ రావు హైదరాబాద్‌లోని కార్యాల యంలో నియామక పత్రాన్ని అందజేశారు. నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంథనికి చెందిన పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నల్లమాచు ప్రభాకర్‌ను నియమించడం పట్ల యైటింక్లయిన్‌కాలనీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అనంతుల రాజు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో వాసవి మాత ఆశీస్సులతో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## మూడు రోజులు తాగునీటి సరఫరా నిలిపివేత

– మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణ చందర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని పెద్దపల్లి పట్టణం, మండలం, శ్రీరాంపూర్ మండలం, ఓదేడు మండలంలోని కొన్ని గ్రామాలలో మూడు రోజుల పాటు తాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లిలోని శాంతి నగర్ వద్ద వేసిన పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు చేసేందుకు 7 నుంచి 9 వరకు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నామని, దీని వల్ల పెద్దపల్లి మున్సిపాలిటీ, పెద్దపల్లి శ్రీరాంపూర్ మండలాలు, ఓదెల మండలంలోని కొంత భాగానికి తాగునీటి సరఫరా ఆగిపోతుందని, ప్రజలు దీనిని గమనించాలని కోరారు.

## నూతన ఎస్సైకి సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త:



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,మాజీ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్,మాజీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు జనప తిరుపతి, యూత్ కాంగ్రెస్ కోనరావుపేట గ్రామ శాఖ అధ్యక్షులు దాడి కుమార్,పిట్టల రమేష్,నేరువాట్ల మహేందర్,మానుమండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి స్థల పరిశీలన చేసిన ఆర్డిఓ

ఓదెల ప్రభాతవార్త :

ఓదెల మండలంలోని శానగొండ గ్రామ అనుబంధ గ్రామమైన గొల్లపల్లి, రూపు నారాయణపేట గ్రామాల మధ్యన ఉన్న లి.ది.ఖ్యు 27 రైల్వే గేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూరు కాగా రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం మంగళవారం పెద్దపెల్లి ఆర్డీవీ గంగయ్య స్థల పరిశీలన చేస్తుండగా గొల్లపల్లి గ్రామస్తులు ఆర్డీవో తో ఇక్కడ మాకు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్దని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి కడితే మా గ్రామంలో మొత్తం రెండెకరాలు భూమి అదేవిధంగా నాలుగు ఇండ్లు పోతున్నాయని ఆర్డీవో తెలిపారు ఆర్డీవో మాట్లాడుతూ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతే గ్రామం అభివృద్ధి చెందుతుందని సమయం వృధా కాకుండా ఉంటుందని మీరు ఆలోచించుకోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి యాకన్న,మాజీ వైస్ ఎంపీపీ జీల తిరుపతి రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్

గంగాధర... ప్రభాత వార్త



గంగాధర మండలం తాడిజెర్రీ మరియు పెద్ద ఆచంపల్లి గ్రామలలో కాంగ్రెస్ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు పురమల్ల మనోహర్ ఆధ్వర్యంలో గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ లో మెంబర్ గా నామోదు చేసుకున్న కుటుంబాలకి 20 కుటుంబాలకి 10 రకాల నిత్యావసర సరులుకు అందించడం జరిగింది.కార్యక్రమంలో మనోహర్ మాట్లాడుతూ గామా ఫౌండేశ్ వారు అందిస్తున్న సేవలు నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకోవాలి అని ఆయన చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గామా ఫౌండేషన్ చొప్పదండి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్ ఉపాధ్యక్షులు గజ్జెల సతీష్ లీదివీ అర్చన లీదివీ మోనిక లీదివీ రేణుక మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

## బాలికల గురుకులంలో రంగవల్లి పోటీలు


చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలోని విద్యార్థులకు రంగవల్లి పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా ఐదవ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించారు విద్యార్థులు ఆకర్షణీయంగా రంగవల్లులను వేసి సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పారు సంక్రాంతి పండగ ఉండడంతో ముందస్తుగా గురుకులంలో ఈ పోటీలను నిర్వహించారు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులలో వారి ప్రతిభను కనబరిచారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎన్ పద్మజ గురుకుల సిబ్బంది పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిన మార్కెట్ చైర్మన్

చొప్పదండి ప్రభాతవార్త



పట్టణంలో అనారోగ్యంతో మృతి చెందిన కొత్తూరి స్వామి కుటుంబానికి చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాలతో చొప్పదండి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్నిపరామర్శించి ఐదువేలు రూపాయుల ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్,రాజేందర్ రెడ్డి,గుంటి మల్లయ్య, కడారి శంకర్, మావురపు రాములు,కనుమల్ల రాజశేఖర్, యామ తిరుపతి, పాలురి ప్రసాద్, బొడిగె తిరుపతి, కల్లేపల్లి అజయ్ బాబు, రాజేందర్,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా పేరిట అన్నదాతలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**చొప్పదండి ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట అన్నదాతలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద రోడ్డుపై బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన తెలిపారు రైతులను మోసం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పన పల్లి సాంబయ్య విజయలక్ష్మి కౌన్సిలర్లు నలుమాచు రామకృష్ణ మాధురి శ్రీనివాస్ కొత్తూరు మహేష్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ లు గడ్డం చుక్కా రెడ్డి ఆరెల్లి చంద్రశేఖర్ బంధారపు అజయ్ కుమార్ కొత్త గంగారెడ్డి సి పెల్లి గంగయ్య వెల్మ నాగిరెడ్డి కొత్తూరు రాజేందర్ కర్ర శ్రీనివాస్ చిన్నారెడ్డి వడ్లూరి భూమయ్య మారం యువరాజ్ గాండ్ల లక్ష్మణ్ పిడుగు తిరుపతి సుద్దాల శ్రీనివాస్ పుష్క మల్ల మధు సింగిరెడ్డి ప్రవీణ్ మాచర్ల రవీందర్ మహేందర్ సత్తు తిరుపతి నరసయ్య మల్లేశం జిల్లాల నరేష్ నరేష్ రావణ్ ముద్దం కుమార్ పెద్దెల్లి అనిల్ మా ఊరం మహేష్ అనిల్ మల్లికార్జున్ మల్లన్న పల్లె స్వామి కొమురయ్య చంద్రయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## దాతలకు ఘనసన్మానం

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండ్నల ఘర్షకుర్తి గ్రామం లోని ఎంపీపీఎస్ గర్షకుర్తి పాఠశాల లో గతం లో సేవలు అందించిన హెచ్ యం కిషన్ రెడ్డి 15000/విలువ గల అంప్లిఫైర్..చిందం ఆంజనేయులు. కత్తి శంకర్ గౌడ్ 13000/విలువ గల సౌండ్స్ స్పీకర్స్ స్కూల్ కీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఎమ్ శశికాంత్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు వై కిష్ణ వేని. పాఠాశాల ఉపాధ్యాయులు బాలకిషన్. మహేందర్. రాజేశ్వరి.ప్రశాంత్ మాట్లాడారు కంకణాల కిషన్ రెడ్డి చిందం ఆంజనేయులు కత్తి శంకర్ గౌడ్ ముందు ముందుఇంకా పాఠాశాలకు సహాయ సహకారలు అందిస్తామని హామీ ఇచ్చారు

## అక్రమార్కులనుండి భూమిని కాపాడండి

### బాధితులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం

**నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త** మడంలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో 14 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన భూమి ఆక్రమణలకు గురయ్యిందని ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బహుజన సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి మేడి వాసుదేవ్.గ్రామంలోని 414 సర్వే నెంబర్‌లో గల నాలుగు ఐదు ఎకరాల భూమి అన్యాక్రాంతమయ్యిందని అన్నారు.కొండూరు మల్లయ్య, ఏర్పుల భిక్షం, దాసారపు నరసింహా, సిరిపంగి రాములు, పిట్టల రామ లింగయ్య, బావండ్లపల్లి సైదులు, పాల లింగయ్య తదితరులకు 1980 లో తలో ఎకరం సీలింగ్ భూమిని పంచారు.అనంతరం ఇందిరమ్మ అర్బన్ కాలనీ కొరకు ఆ భూమిని ప్రభుత్వం స్వాధనం చేసుకుని నష్టపరిహారాన్ని కూడా చెల్లించలేదని, దీనిని అదునుగా చేసుకుని కొందరు ఆక్రమణదారుల కారణంగా అప్పటినుండి భూమి ఆక్రమణలకు గురవుతుందని అన్నారు. బాధితులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తగిన న్యాయం చేయలేదు.బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సరిపంగి దిలీప్ కుమార్, సీనియర్ నాయకులు అశోక్, పాలె మహేశ్, వడ్డేపల్లి రాంబాబు, సిరిపంగి భూపాల్, నారపాక రాజు, దండు ప్రశాంత్, ఇంద్రకంటి లింగస్వామి, దండు ఎల్లయ్య, మేడి రామలింగయ్య బాధితులు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం లో మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇటీవల పలు కారణాలు చేత మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు, తక్కలపల్లికి చెందిన దొనకొండ చంద్రయ్య, తాటిపల్లి గ్రామానికి చెందిన సుంకపాక హనుమయ్యలు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ 5 వేల చొప్పునఆర్థిక సంఘం అందజేయగా, రామన్నపేట గ్రామానికి చెందిన క్యాతం మల్లేశం కుటుంబ సభ్యులను ఫార్మర్సించి వారికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా జానకయ్య

మల్యాల, ప్రభాతవార్త



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన పరిశజానకయ్య ను నియమించారు, ఈ మేరకు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నియామక పత్రాన్ని మంగళవారం జారీ చేశారు, అధ్యక్షుల అనుమతి మేరకు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు గాజుల గంగా మల్లేశం, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ముల్క మల్లయ్య తో కలిసి అందజేశారు,

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాల రూరల్, జనవరి 07, ప్రభాతవార్త :



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు తన నివాసంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. గుండ్రాంపల్లి గ్రామంలో జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్డులోని డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, సర్వీస్ రోడ్డును పొడిగించాలని, వాహనాల రాకపోకలకు నూతనంగా వెహికల్ అండర్ పాస్ (వీయూపీ) ను ఏర్పాటు చేయాలని, రహదారికి ఇరువైపులా బస్సు షెల్టర్లను ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తిచేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని, దరఖాస్తు చేసుకున్న వికలాంగుల, వృద్ధాప్య, వితంతు ఒంటరి మహిళ పింఛన్లను ఇప్పించాలని, గుండ్రాంపల్లి నుండి సుంకెనపల్లి మీదుగా వెల్లంకి వరకు బీటీ రోడ్డుకు మరమ్మతు పనులు చేయించాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులు, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య నాయకులు సీమ వెంకటేశం, పానుగుల్ల శివ పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం దిశగా ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాత వార్త :



బిఆర్ఎస్ వారు 10 సంవత్సరాలలో చేయలేని పనులను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నామని ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న పనులను చూసి జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ ,ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేకపోయారని ప్రశ్నించారు. రాజన్న ఆలయ విస్తరణ, రోడ్ల వెడల్పు, అన్నదాన సత్రం నిర్మాణం, ముంపు గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు వంటి కార్యక్రమాలు చూసి ఓర్వలేకే ఇంటి పత్రికలో రోత పుట్టించే రాతలు రాస్తున్నారని,పిచ్చిపిచ్చి కథనాలు రాస్తూ కేటీఆర్ మెప్పు పొందాలని చూస్తున్నారని అన్నారు. రాజన్న కోడెలను రైతులకు ఇచ్చే సంస్కృతి తీసుకువచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని, రాజన్న సొమ్ము అనా పైసా కూడా వృధా కానివ్వనని అన్నారు ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వాడిగా ప్రజలందరికీ తోడుగా ఉండి వాటిని పరిష్కారాన్ని కృషి చేస్తున్నని అన్నారు ఈ కార్యక్రమంలో అర్బన్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు మీమొన్నటి రోజున మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ మాట్లాడుతున్న బిఆర్ఎస్ భవన్ కు ప్రభుత్వం ఎకరామిస్తే రెండు ఎకరాలు కబ్జా అయిందని చెప్పడం జరిగింది..మీరు మీ అనుచరులు ప్రైమ్ ట్రైన్ టైం లోకేషన్ లో కబ్జాలు చేశారని ఇదివరకే చెప్పడం జరిగింది..మళ్లీ రోత పుట్టించే రాతలు రాస్తూ సమాధానం చెప్పలేదు అనడం మీకే చెల్లింది..ప్రజా ప్రభుత్వంలో మేము ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే ఓర్వలేక వ్యక్తిగతంగా రాతలు రాస్తున్నారు..మీ వాలకం చూస్తే ఆడలేక ఒడ మద్యల్లో అనుచందన మారింది. కొదురుపాకలో ప్రజా సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు ఇస్తే దానిపై కూడా రాజకీయాలు చేస్తున్నారు..ఒక బీసీ బిడ్డ ఎమ్మెల్యేగా గెలిచి ఎమ్మెల్యేకు దరఖాస్తులు ఇస్తే చూసి ఓర్వలేక పోతున్నారు..సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు ఇస్తే తప్పేంటి..?? నువ్వు చిన్నప్పుడు ఆడుకున్న అమ్మమ్మ ఊర్లో ఒక బీసీ బిడ్డకు దరఖాస్తులు ఇస్తే చూసి ఓర్వలేక పోతున్నారు..మేము ప్రజలకు జవాబు దారితనంగా పనిచేస్తున్నాం..1000 కోట్ల అభివృద్ధి ఎక్కడ అంటున్నారేఆనాడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 700 కోట్లతో వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. కావాలంటే శిలాఫలకాలను వెళ్లి చూసుకోండి..శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులకు 325 కోట్లను ప్రభుత్వం కేటాయించడం జరిగింది..ఇప్పటికైనా కొందరి మెప్పు పొందడానికి రాస్తున్న రోతలు పుట్టించే రాతలను మానుకోవాలి...నేను రాజకీయాలకతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న..దొరగారు చేతిలో బందీ అయిన తెలంగాణ ఏడు లక్షల కోట్ల అప్పులోకి నెట్టారు..గతంలో సంవత్సరానికి 6000 కోట్ల వడ్డీ కడితే దొర గారి నిర్వాకం వల్ల నెలకు 6000 కోట్ల వడ్డీ కట్టే పరిస్థితి ఏర్పడ్డాయి..అయినా కూడా సంక్షేమం అభివృద్ధి ఎక్కడ కూడా ఆపడం లేదు..ఇప్పటికే ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్లకు ఉచిత కరెంటు, గల్ఫ్ లో మరణించిన వారికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరుగుతుంది..రైతుల రైతు కూలీల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పాటుపడుతుంది..రాష్ట్రంలో భూమిలేని సుమారు 15 లక్షల కూలీలకు 12000 ఇవ్వడం జరుగుతుంది..అర్బన్ మండలంలో మొన్నటి రోజున 2 కోట్ల 60 లక్షల ఈజీఎస్ నిధులు కేటాయించడం జరిగింది.

# ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ఇవ్వాలి

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

ఎన్నికల సమయంలో రైతులకు ఎకరానికి 15 వెలు రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పుడు 12 వెలు ఇవ్వడం రైతులను మోసం చేయడమేనని బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. రైతు భరోసా ఎన్నికల హామీ మేరకు ఇవ్వాలని కోరుతూ వేములవాడ తెలంగాణ చౌక్ లో బి ఆర్ ఎస్ నాయకులు అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి రైతు భరోసా పూర్తిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోనే రైతులకు ఎకరానికి 15 వెలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక తీరా 12 వెలు ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే అని అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల హామీలను అమలు చేయాలని లేకపోతే బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని అన్నారు. ఈ



కార్యక్రమంలో నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మ శెట్టి విజయ్, ఏస తిరుపతి, గడ్డం హనుమాన్లు, గోస్కుల రవి, నరాల శేఖర్,గోలి మహేష్, తదితరులు పాల్గొన్నారు

# ఆపన్న హస్తం అందించండి

- క్యాన్సర్‌తో బాధ పడుతున్న మహిళ
- చికిత్స కోసం రూ.5లక్షలు అత్యవసరం
- దాతల సహాయం కోసం ఎదురు చూపు
- ఆదుకోవాలని కన్న కూతుళ్ల వేడుకోలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన లోకుర్తి రజిత అనే నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ కూలీ పని చేస్తూ కుటుంబ బారాన్ని మోస్తుంది. భర్త తన వెంట లేక ఇద్దరు కూతుళ్లను కైకిలికి వెళ్లి సాకుతుంది. ఈ క్రమంలో ఆరోగ్యం సరిగా లేక దవాఖానకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోగా, క్యాన్సర్ అనే మహమ్మారి వచ్చిందని తేల్చి చెప్పారు. దీంతో చేతిలో డబ్బులు లేక మెరుగైన వైద్యం చేయించుకోలేక తీవ్ర మనోవేదనకు గురైంది. ఇటీవల వ్యాధి మరింతతీవ్రం కావడంతో కరీంనగర్‌లోని ఓ దవాఖానకు వెళ్లింది. పరీక్షించిన వైద్యులు రోజు రోజుకు ఆరోగ్యం క్షీణిస్తుందని చికిత్స కోసం రూ.5లక్షలు అత్యవసరమని చెప్పడంతో కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. వైద్య ఖర్చుల కోసం దాతలు సహాయం చేసి తమ తల్లిని కాపాడాలని రజిత కూతుళ్లు వినీల, వినిత వేడుకుంటున్నారు. సాయం అందించే వారు ఫోన్ పే నెంబర్ 7993268667, లోకుర్తి రజిత, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఖాతా నెంబర్ 62283641961 బ్రాంచ్ వేములవాడ



ఐఎఫ్ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్0020147 ద్వారా సహాయం అందించాలని కోరారు.

## మెడికల్ క్యాంప్

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట బాలుర ఆశ్రమ పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులను మంచిగా వాష్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రషీద్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం సరిత తదితరులున్నారు.



# వేములవాడ వార్త

## వేములవాడ గ్రంథాలయానికి పుస్తకాలు అందించిన లయన్స్ క్లబ్ సభ్యులు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



ఆన్లైన్ చదువులకన్న పుస్తకాల ద్వారా చదవడం చాలా ఉపయోగకరమనీ, విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్, డాక్టర్ నాగరమేష్ అన్నారు.వేములవాడ పట్టణంలోని శాఖా గ్రంథాలయానికి నాగ రమేష్ శనివారం దాదాపు రూ. 20 వేల విలువైన పుస్తకాలను లైబ్రేరియన్ అనిత చేతుల మీదుగా పాఠకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని, పాఠ్య అంశంపై పట్టు పెరుగుతుందని అన్నారు. లైబ్రేరియన్ అనిత మాట్లాడుతూ ఇటీవలే నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రంథాలయంలో పూర్తిస్థాయి పుస్తకాలు లేవనీ, దాతలు పుస్తకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠకులు లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు నగుబోతు రవీందర్, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర సమరయోధులు గడ్డం తిరుపతిరెడ్డి వర్ధంతి వేడుకలు

చందుర్తి జనవరి 7 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ స్వతంత్ర సమరయోధులు గడ్డం తిరుపతిరెడ్డి 16 వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, గడ్డం తిరుపతిరెడ్డి నైజాం రజాకార్లను ఎదిరించి స్వతంత్ర పోరాటంలో ముందు నిలిచారు, ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు బద్దం మల్లారెడ్డి, సునంద, పుష్పలత, గడ్డం దామోదర్ రెడ్డి నాయకులు మల్యాల నర్సయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కుమ్మరి స్వామి, నాగరాజు, లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఏడు రోజుల హుండీ ఆదాయం రూ.1,28,78,106

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఏడు రోజుల హుండీ ఆదాయం రూ.1,28,78,106 వచ్చిందని కార్యనిర్వహణ అధికారి వినోద్ రెడ్డి తెలిపారు. ఏడు రోజుల రాజన్న ఆలయ హుండీ లెక్కింపును మంగళవారం చేపట్టారు. ఎస్పిఎఫ్, హోంగార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. హుండీ లెక్కింపులో శివరామకృష్ణ భజన మండలి వారు పాల్గొని లెక్కించారు. కాగా నగదు రూ.1,28,78,106 వచ్చిందని, బంగారం 305 గ్రాములు, వెండి 8కిలోల 200 గ్రాములు సమకూరిందని కార్యనిర్వహణ అధికారి వినోద్ రెడ్డి తెలిపారు.

# నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వము ధీమగా ఉంటుంది

**ప్రభుత్వ విప్‌ట్లూరి లక్ష్మణ్ కుమార్**

బుగ్గారం ప్రభాతవార్త 7 జనవరి :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు లకళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు బుగ్గారం కేంద్రంలో నీ స్థానిక ల్పీప్లు కార్యాలయంలో 19 లక్షల 41 వేల రూపాయల విలువ గల 78 సిఎంఆర్ఎఫ్ చెక్కులను,31 లక్షల రూపాయల విలువగల 31 కళ్యాణ లక్ష్మీ షాదిముబారక్ చెక్కులను అర్హులైన నిరుపేద లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల గల్ఫ్ లో మృతి చెందిన గోపులాపూర్ గ్రామానికి చెందిన గోవిందుల రవి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయినా 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రొసిడింగ్ కాపీని రవి కుటుంబానికి అందజేశారు...అనంతరం మీడియాతో మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందుకున్న లబ్ధిదారులకు శుభా కాంక్షలు తెలియజేశారు గత పాలకులు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి మాకు అప్పగించడం జరిగిందని,అయినప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు, ఈ నెల 26 నుండి సాగు చేసుకున్న రైతుకు భరోసా ఇచ్చే విధంగా రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని, రైతులకు ఇప్పటికే 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేయడం జరిగిందని,కుటుంబాన్ని వదిలి జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారు ఎవరైనా అక్కడే మృతి చెందితే వారి కుటుంబానికి భరోసా ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ను అందించడం జరుగుతుందనీ,దానికి సంబంధించి గోపులాపూర్ గ్రామానికి చెందిన రవి కుటుంబానికి ప్రొసిడింగ్ కాపీని అందించడం జరిగిందని,గత బి.ఆర్ ఎస్ పాలకులు గల్ఫ్ లో మృతి చెందిన వారి గురించి కనీసం పట్టించుకోలేదన్నారు కానీ మొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వం వారి కుటుంబాలకు ఒక ధైర్యం ఇచ్చే విధంగా ఇట్టి స్కీమ్ ను అమలు చేయడం జరుగుతుందని, ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎండి మాజీద్ , ఎంపీటీవో ఇన్చార్జి అఫ్జల్ మియా, అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## సంక్రాంతి సంబరాలకు ఎస్ఐ కి ఆహ్వానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని గోదూరు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ యాదవ్ ను సన్మానించి గోదూరు గ్రామంలో జరిగే సంక్రాంతి సంబరాలకు ఆహ్వానించారు. గోధూరు గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటల పోటీలు నిర్వహించినట్లు వివాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కమిటీ లు ఉండడం మంచిదేనని, కానీ గ్రామ అభివృద్ధి కమిటీ పేరుతో చట్ట వ్యతిరేక పనులు చేయకూడదని హెచ్చరించారు. గ్రామం అభివృద్ధిలో భాగంగా అలాగే చట్టానికి సహకరించే క్రమంలో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పాలుపంచుకోవడం ద్వారా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపెల్లి వెంకటస్వామి, వైస్ చైర్మన్ ప్రవీణ్, క్యాషియర్ రాదారపు రాజు, వలకొండ శ్రీధర్, మిట్టపల్లి భూమారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత అవగాహన సదస్సు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా మంగళవారం రోజున ,విద్యార్థులకు వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, వివేచనతో వాహనాలను వినియోగించాలని కోరారు,అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ, జీబ్రా క్రాసింగ్ ల వద్ద మాత్రమే రోడ్డు దాటాలని, బస్సు ఆగినప్పుడు మాత్రమే ఎక్కడం దిగడం చేయాలని, తగిన వయసు లేకుండా, లైసెన్స్ లేకుండా, మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే, జీవితాలు నాశనం అవుతాయని సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాదారులు బీమా పథకాలు పొందాలి

గొల్లపల్లి ప్రభాతవార్త. :



ప్రతి ఒక్క బ్యాంకు ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి భీమా పథకాలు పొందాలని లక్ష్మీపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రాజు, అకౌంటెంట్ ఐశ్వర్య అన్నారు. గొల్లపల్లి మండలంలోని వెంగళపూర్ గ్రామంలో గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులతో జన సురక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు తక్కువ ప్రీమియంతో రెండు లక్షల బీమా సదుపాయం గల పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని నమోదు చేసుకొవాలని అన్నారు. సాధారణ ,ప్రమాద మరణాలకు రెండు లక్షల రూపాయల బీమా సదుపాయం ఉంటుందని ప్రతి ఒక్కరు ఇట్టి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్, మాజి ఉప సర్పంచ్ ఎడమల మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అజయ్, కొంద్ర గంగారెడ్డి, గిద్దె నర్సమ్మ, సి ఏ గాయత్రి , జాన మల్లేష్, బ్యాంకు సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

చైర్ పర్సన్ గుండాటి గోపిక, జితేందర్ రెడ్డి

ఎండపల్లి ,ప్రభాతవార్త,



మండలంలోని అంబారిపేట గ్రామపంచాయతీ ఆవరణలో వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సౌజన్యంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి, రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది . ఈ శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ప్రారంభించారు , ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారుగా,100 మంది పరీక్షలు చేసుకోగా,కొంత మందికి శిబిరంలోనే నేత్ర వైద్యానికి సంబంధించిన తగిన మందులు పంపిణీ చేశారు.అనంతరం నేత్రాలకు శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించిన కొంత మందిని ఉచిత నేత్ర శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సు ద్వారా తరలించారని నిర్వాహకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి అధ్యక్ష, కార్యదర్శులు దుంపేటి తిరుపతి, తుమ్మల రమణారెడ్డి, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, కుంట మల్లారెడ్డి, గడ్డం నంది రెడ్డి, కే.సత్యనారాయణ రావు లతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు , మాజీ సర్పంచ్ గుండాటి జితేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొలోజు శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికత పరిజ్ఞానంతో సాగు చేయాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :

రైతులు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయ సాగును అలవర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి కరుణ, సా అండ్ రిప్ కంపని ప్రతినిధి మురళీధర్ రావు అన్నారు.సావ్ అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ(యుఎవి) ఆధ్వర్యంలో గోల్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు వరిలో ఆరుతడి వ్యవసాయం మరియు డ్రోన్ స్ప్రేయింగ్ పద్ధతుల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏవో కరుణ మాట్లాడుతూ వరిలో వెలువడే మిథెన్ విషవాయువు సల్ఫర్ డయాక్సైడ్ వల్ల నష్టాలు తెలుపుతూ వాటిని తగ్గించేందుకు రైతులు ఆరు తడి పద్ధతి ద్వారా వ్యవసాయం సాగు చేయాలని రైతులకు నీరు ఆదాతో పాటు తెగుళ్లు, వేరుకొల్లు తగ్గడం భూసారం దిగుబడి పెరగడం గురించి రైతులకు వివరించారు. మురళీధర్ రావు మాట్లాడుతూ వరిలో వచ్చే విషవాయువు తగ్గించటం కోసం కంపెనీ ప్రతినిధులు పొలం వద్దకు వచ్చి సూచనలు సలహాలు ఇస్తారన్నారు. మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, రోప్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ మనోహర్, మాజీ మార్కెట్ చైర్మన్ ముస్కు లింగారెడ్డి, ఏఈఓ లు కాసారపు అశ్విని,రాజు , యుఎవి డ్రోన్ కంపెనీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నసీర్, సా అండ్ రీప్ కంపెనీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, వశిష్ట కుమార్, జిల్లా కోఆర్డినేటర్ స్వప్న , హేమంత్, వినోద్,తిరుపతి ఎగ్జిక్యూటివ్స్ మరియు మండలం లోని వివిధ గ్రామాలనుంచి రైతులు పాల్గొన్నారు..

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఈనెల 10న నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ముక్కోటి ఏకాదశి ఏర్పాట్ల కోసం లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో మంగళ వారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన లక్ష్మణ్ కుమార్ పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకూడదని, ప్రత్యేక క్యూ లైన్ లో ఏర్పాటు చేయాలని, మంచినీటి సౌకర్యంతో పాటు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం ఏదైనా పొరపాట్లు జరిగితే గనుక ప్రస్తుతం నిర్వహించనున్న ఉత్సవాలలో వాటిని పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలు ఆచార, సాంప్రదాయ ప్రకారం సమయానికి అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. ఇలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వరద పెల్లి గ్రామానికి చెందిన పీచర శ్రీ హర్ష సౌజన్యంతో రూ. 1.25 లక్షల విరాళాలతో ఏర్పాటు చేసిన విచారణ కేంద్రాన్ని లక్ష్మణ్ కుమార్



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్ , మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సతమ్మ, తహసిల్దార్ కృష్ణ చైతన్య, సీఐ రాం నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ ధర్నాలు

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ ధర్నాలు, ఆందోళనలు చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్కె గార్డెన్స్ లో మంగళవారం ఎమ్మెల్యే విజయ రమణా రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ లీడర్లు రోడ్లపైకి వచ్చి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రెండు సార్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణ మాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల చొప్పున రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. నియోజక వర్గంలో రూ.239 కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల రుణ మాఫీ కానీ కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు. సన్న వడ్లకు రూ.59.20కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమా చేశామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు అందిస్తామని తెలిపారు. రైతులకు ఇలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సంక్షేమ పథకాలు చేపడుతుంటే 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ రైతులకు ఏం చేసిందని ఆయన నిలదీశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ చేస్తున్న ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ రేస్ ఫార్ములా కేసులో కెటిఆర్ ప్రజలకు చెప్పేదొకటి చేతల్లో చేసేది మరొకటిగా ఉందని అన్నారు. ఒకవైపు విచారణకు హాజరవుతా అవసరమైతే జైలుకు వెళ్తా అని ప్రగల్భాలు పలికిన కెటిఆర్ తిరిగి అరెస్ట్ భయంతో గౌరవ హైకోర్టులో క్వాట్ పిటిషన్ వేశారని అన్నారు. గౌరవ హైకోర్టు తాజాగా ఆయన పిటిషన్ కొట్టి వేసిందని అన్నారు. ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాలంటే ఎసిబి విచారణకు హాజరు కావాలని విజయ రమణా రావు సూచించారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య, బూతగడ్డసంపత్, బండారి రామ్మూర్తి, నందనవేమి రాజేందర్, తూముల సుభాష్, ఆశ్రాఫ్, సయ్యద్ మ స్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కుమార్, గాజుల రాజమల్లు, సామ రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, అల్ల సుమన్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, సర్వర్ తదితరులున్నారు.

## సిఇ ఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొంద వచ్చని జిల్లా ఎస్పీ గారు అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 120 మొబైల్ ఫోన్లను ( సుమారు 18 లక్షల విలువగల ) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈ ఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిఇ ఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 786 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సిఇ ఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , సిఐఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహముద్, కానిస్టేబుల్ అజర్ యాకూబ్ పాల్గొన్నారు.

## డైరెక్టర్ను కలిసిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డిని స్థానిక బంగ్లాస్ ఏరియాలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కేంద్ర కమిటీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమస్యలపై వివరించారు. సమస్యలపై సానుకూలంగా డైరెక్టర్ స్పందించారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాట ఓదెలు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి రామచందర్, గౌరవ ముఖ్య సలహాదారు పులి మోహన్, ఆర్జీ 1 సెక్రటరీ ఆకునూరి రాజశేఖర్ తదితరులున్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ నివాసంలో ఆయన చేతుల మీదుగా వైశ్య న్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను మంగళవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెనిశెట్టి నట రాజశేఖర్, డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కొమురవెల్లి సుధాకర్, కోశాధికారి చిట్టిమల్ల కిషోర్, వైశ్య సంఘం సీనియర్ నాయకులు చింతకింది విశ్వనాథం, వైశ్య కిరణం సంపాదకులు బళ్ల చంద్ర ప్రకాస్ గుప్తా, సీనియర్ న్యాయవాది పాత అశోక్, యాద వెంకట్ రమణ, గోదావరిఖని స్ఫూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు నార్ల ప్రసాద్, మల్లికార్జున్, అశోక్, సీనియర్ లయన్స్ క్లబ్ నాయకులు కోలేటి శ్రీనివాస్, రామిడి వెంకట ముత్యం, మాజీ కోశాధికారి వాసవి క్లబ్ గుండ రాజేంద్ర ప్రసాద్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు అనంతుల రాజశేకర్, టి.రాజలింగం, కాంగ్రెస్ నాయకులు రవి కుమార్, సాయి తదితరులున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 43వ డివిజన్లో సిసి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ కార్యక్రమం మంగళవారం జరిగింది. టియుఎఫ్ఐడిసి నిధులు 80లక్షల రూపా యలతో చేపట్టిన నిర్మాణం పనులను కాంగ్రెస ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా 43వ డివిజన్లో రోడ్డు నిర్మాణం చేపడతామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్ ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, నాయకులు సొల్లు రామస్వామి, రామకృష్ణ, స్వరాజ్, అడప కృష్ణ, మంతెన శ్రీకాంత్ తదితరులున్నారు.

## ఎంఆర్పిఎస్ రామగుండం కార్పొరేషన్ అడ్హాక్ కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ ఏరియా ఎంఆర్పిఎస్ అడ్హాక్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. కన్వీనర్గా కన్నూరి ధర్మేందర్, కో కన్వీనర్గా చిలుముల గట్టయ్య, ఏలూరి రాంబాబు, అట్లూరి లింగస్వామి మాదిగను ఎన్నుకున్నారు. అదేవిధంగా కన్వీనర్గా ఐరుగురాల శివ కుమార్ మాదిగ, కో కన్వీనర్గా గుండ్ల రాకేష్ మాదిగ, కాదాశి శంకర్ మాదిగను ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించినందుకు ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వెంకటస్వామి, జిల్లా ఇన్ఛార్జి రుద్రారం రామచందర్, రామగుండం కార్పొరేషన్ ఇన్ఛార్జి రేణికుంట సాగర్ మాదిగ, జిల్లా నాయకులు మంతెన చందు, మడిపల్లి దశరథం మాదిగ, పల్లె బాపు మాదిగ, కాంపల్లి శ్రీనివాస్, కాజీపేట రాజన్న, ఏదునూరి కొమురయ్యకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్పై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని గాయత్రి స్కూల్లో రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్ని వెంట ఉంచుకోవాలని సూచించారు.

## వైభవంగా సామూహిక అనఘాష్టమి వ్రతం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి బంగ్లాస్ ఏరియాలోని దుర్గామాత ఆలయంలో ఆర్జీ 1 లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీ అనఘాష్టమి వ్రతాను వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. పూజల్లో ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రత జిఎం రామగుండం రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా, ఎసిఎంఓ కిరణ్ రాజ్కుమార్, ఏజెంటచిలుక శ్రీనివాస్, అధికారులు నాగేశ్వర్, సభ్యులు లలిత, రశ్మి, సూర్యలక్ష్మి, సుధారాణి, నిర్మల, చిలుక లక్ష్మి, స్వరూప, శిరీష, రజిత, సురేఖ, శ్రీదేవి తదితరులున్నారు.

## ఎస్టియూ క్యాలెండర్ ఆవిష్కరణ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ఎమ్మార్సి కార్యాలయంలో మండల విద్యాధికారి హేమలత, ఇల్లందకుంట ఎంఈవో రాములు నాయక్ చేతుల మీదుగా ఎస్టీయు ఉపాధ్యాయ సంఘ నాయకులు 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్లో ఉపాధ్యాయులకు విద్యా సంవత్సరపు వార్షిక సూచనలు, సెలబస్, ప్రభుత్వ సెలవు దినాలు, ఆప్షనల్ హాలిడేస్తో పాటు సంవత్సరంలో వచ్చే త్రైమాసిక, అర్ధవార్షిక, వార్షిక పరీక్షల సమాచారం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వ పరంగా నియమితమైన ప్రభుత్వ జీవోలు, వాటికి సంబంధించిన ఫలాలు వివరించండం జరిగిందన్నారు. విద్యాశాఖ అధికారులు, సంఘ నాయకుల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరుగగా, తొలుత ఇద్దరు ఎంఈవోలకు సంఘం నాయకులు డైరీలను అందజేసారు. ఎస్టీయు నాయకులు యం నాగరాజు, పురుషోత్తమ మూర్తి, లోకిని తిరుపతి, అశోక్ కుమార్, డి రాజు, నాయక్, హరీష్, ప్రవీణ, వినీత, రాగిని, మనీషలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఓసిపి 3 ఆర్విఆర్ పని స్థలాలను పరిశీలించిన డైరెక్టర్ పిపి అండ్ పా జి.వెంకటేశ్వర్ రెడ్డి

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి 3 ప్రాజెక్ట్లో గుత్తేదారు పనులు నిర్వహిస్తున్న ఆర్విఆర్ పని స్థలాలను సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్, పా జి.వెంకటేశ్వర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. వారు ముందుగా వ్యూపాయింట్ ద్వారా పని స్థలాలను అలాగే ఆర్విఆర్ గుత్తేదారు నిర్వహిస్తున్న ఓవర్ బర్డెన్ తొలగింపు పని స్థలాలను పరిశీలించారు. ఓవర్ బర్డెన్ లక్ష్యాలు వెనుక బడేందుకు గల కారణాలను అడిగి తెలుసుకొని, లక్ష్యాలకు అనుగుణంగా ఓవర్ బర్డెన్ తొలగింపు పని స్థలాలు పెంచుకోవాలని, యంత్రాల వినియోగం పెంచుకోవాలని సూచించారు. వారి వెంట జిఎం బి.వెంకటయ్య, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా, ప్రాజెక్ట అధికారి మధుసూదన్, ఓసిపి 3 సర్వే అధికారి నర్సింగా రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## 9న విద్యుత్ వినియోగదారుల సదస్సు

రామగిరి ప్రభాతవార్త:

ఈ నెల 9వ తేదీన రామగిరి మండలం రత్నాపూర్ రైతు వేదిక ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచినట్లు వరంగల్ తెలంగాణ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్.వి.వేణుగోపాల చారి తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మర్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. టెక్నికల్ మెంబర్ కె రమేష్ ,ఫైనాన్స్ మెంబర్ చరణ్దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎం రామారావు లు ఈ వినియోగదారుల సదస్సులో పాల్గొంటారు.

# మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**-ఆరు నెలల్లో మున్సిపల్ కార్యాలయం పూర్తి చేయాలి**
**-మంథని పట్టణానికి రింగ్ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు**
**- ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవా ర్త:

మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రాను ఆరు నెలలు నూతన పురపాలక భవనం పూర్తి చేస్తామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు మంథని లో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మునిసిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డితో కలిసి మంథని పట్టణంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 24 కోట్ల 5 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 30 కోట్లతో రోడ్లు, డ్రైయిన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. నేడు పురపాలక కార్యాలయం, డంపింగ్ యార్డ్ నందు సేగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్ షెడ్, ఆఫీసు రూమ్ సెక్యూరిటీ రూమ్ ,టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జ్ పెద్దపల్లి, గోదావరిఖని, కాటారం నుండి మంథని పట్టణానికి వచ్చే రోడ్డు ప్రారంభంలో ఆర్చిలను 9 కోట్ల 20 లక్షలతో చేపట్టామని అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో శ్రీరామ్ నగర్



నుంచి మాత శిశువు హాస్పిటల్ , పోచమ్మ వాడ నుంచి గోదావరిఖని క్రాస్ రోడ్ , లైన్ గడ్డ, గంగాపురి క్రాస్ రోడ్, గిట్ల రమణారెడ్డి విగ్రహం, కూచి రాజు పల్లి క్రాస్ రోడ్ వద్ద 6 కోట్ల 71 లక్షలతో సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు. పట్టణంలో సమీకృత వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణం, వివిధ వార్డులలో సిసి రోడ్డు, సైడ్ డ్రైయిన్ నిర్మాణ పనులను 8 కోట్ల 14 లక్షలతో మంజూరు చేసి పనులు ప్రారంభించామని అన్నారు. ఈరోజు మొత్తం పట్టణంలో 24 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు. 6 నెలల కాలంలో మున్సిపల్ కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలని మంత్రి అధికారులకు సూచించారు. గత 10 సంవత్సరాలలో మంథని ప్రాంతం ఆశించిన అభివృద్ధి జరగలేదని, ముఖ్యమంత్రి సహచర మంత్రుల సహకారంతో మంథని నుంచి మంచిర్యాలను కనెక్ట్ చేస్తూ 140 కోట్లతో గోదావరి నదిపై బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని, అదే విధంగా మంథని పట్టణానికి రింగ్ రొడ్డు నిర్మాణం వల్ల పట్టణ విస్తరణ పెరుగుతుందని మంత్రి తెలిపారు. మంథని పట్టణ విస్తరణ జరుగడం వల్ల దేశ విదేశాలలో ఇతర ప్రాంతాలలో స్థిర పడిన ప్రజలు సొంత గ్రామాలలో ఇండ్లు నిర్మించుకునేందుకు, ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్ల అభివృద్ధి ద్వారా వాణిజ్య సదుపాయాలు మెరుగవుతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, ఆర్డిఓ సురేష్, తాసిల్దార్ రాజయ్య, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, మంథని సత్యం, పర్వవేన మోహన్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఈ ఈ సంపత్ తో పాటు కౌన్సిలర్లు కాంగ్రెస్ పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నాం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

మేడిపల్లి, ప్రభాతవార్త



ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నామని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో సుమారు రూ.34లక్షల 50వేల అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు.మేడిపల్లి మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్గా మ్యాదం వినోద్కుమార్లతో పాటూ డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పుగా మార్చిన రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ పథకాలు ఆపకుండా అమలు చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రతి రోజు 18గంటలు కష్టపడి రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నామని, రైతులకు దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రూ. 21వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన సంవత్సరంలోపే మోత్కురావ పేట్-చందుర్తి రోడ్డు నిర్మాణానికి అనుమతులు తీసుకువచ్చామని, త్వరలోనే మొదటి దశ పనులు ప్రారంభమౌతాయన్నారు. మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని, మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల ప్రజల వరద ప్రధాయని సూరమ్మ చెరువు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వేములవాడ నియోజకవర్గం పరిధిలో రూ. 1వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని, గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీకి కూడా కేటాయించలేక పోయారన్నారు. భీమారం మండల కేంద్రంలో సబ్ స్టేషన్, అయోధ్య-పోరుమల్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని, ఉమ్మడి మేడిపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తామన్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఎల్ఓసీలో, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సుమారు 11కోట్ల పైలుకు లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు కొత్తపథకం అమల్లోకి తెచ్చిందన్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభం కానుందని, ఈ పథకంతో రాష్ట్రంలో 15లక్షల కుటుంబాలు లబ్దిపొందుతాయన్నారు. అనంతరం కాచారం గ్రామంలోని మైలారం మల్లన్నస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు, మన్నెగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ తేలు నరేష్ నిర్వహిస్తున్న మేడిపల్లి, కథలాపూర్, భీమారం మండలాల క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండలాల అధ్యక్షులు ఏనుగు రమేష్రెడ్డి, సింగిరెడ్డి నరేష్రెడ్డి, కార్యదర్శి చేపూరి నాగరాజ్, మాజీ ప్రజాప్రతినిధులు కుందారపు జలేందర్, మకిలి ఇస్రాయిల్, వంగ వెంకటేశం, చేపూరి నాగరాజులతో పాటూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహిళలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా "తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్" నిర్వహిస్తున్న సఖి కేంద్రము జగిత్యాలను జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి సఖి సెంటర్లో రిజిస్టర్లని తనిఖీ చేస్తూ క్లిష్టమైన కేసులను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మహిళలు పని చేసే చోట కలిగే ఇబ్బంధులని గురించి మహిళలపై లైంగిక దాడి చట్టము పై కూడా అవగాహన కార్యక్రమాలను చేపపట్టాలి అని అలాగే జిల్లా కలెక్టర్ సముదాయము నందు పని చేస్తున్న ఉద్యోగులందరికి కూడా అవగాహన కలిగే విధముగా కార్యక్రమములు చేపట్టాలి అని సూచిస్తూ సఖి సిబ్బంది పని తీరు ను అభినందించడము అయినయిది. జిల్లా సంక్షేమ అధికారి జగిత్యాల జిల్లా డాక్టర్ నరేష్ , తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ సీఈవో అటు కుల శ్రీనివాస్, సఖి కేంద్రం సి ఏ కట్కూరి లావణ్య సఖి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమి అప్పగింత

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహజన్ సమక్షంలో అందజేత**
**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి**

తంగళ్ళపల్లి,జనవరి 7,ప్రభాతవార్త:



జిల్లాలో ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన సుంచుల కుమారస్వామి తిరిగి ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన సంచుల కుమారస్వామి గ్రామ సర్వే నెంబర్ 464లో గల 3 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదరు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటిదాకా దాదాపు 250 ఎకరాలు ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై సమీక్షించారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎనసిడి సర్వే, దయాగ్నోస్టిక్ హబ్, ఎంఎల్హెచ్పి పని తీరు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా పర్యవేక్షణ జరగాలని, ప్రసవానికి దగ్గరగా ఉన్న గర్భిణీ మహిళలను రెగ్యూలర్గా మానిటర్ చేయాలని అన్నారు. గర్భిణీ మహిళలకు రెగ్యూలర్గా చెకప్ సకాలంలో జరగాలని, ఎఎన్సి రిజిస్ట్రేషన్ 100శాతం కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తదితరులున్నారు.

## దప్పు కళా నాయకుల జిల్లా కమిటీ నియామకం

**వేములవాడ, ప్రభాతవార్త.**

దప్పు కళా నాయకుల జిల్లా కమిటీని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి దప్పు కళా నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గజ్జల అశోక్, ఉపాధ్యక్షులుగా ఎలుపుల దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా అంతడుపుల గణేష్, కార్యదర్శిగా పూదూరి సంజీవ్, పొత్తూరు రాజు, గౌరవ అధ్యక్షులుగా ఆకునూరి దేవయ్య, మాట్ల తిరుపతిని నియమించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్, గుండేటి రాజు, ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి, కో కన్వీనర్ సవలపల్లి రాకేష్, దొబ్బల ఆనంద్, వేములవాడ మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్, చందుర్తి మండల అధ్యక్షులు తర్రి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి బాబు, కొమ్ము శంకర్, సాగర్, శ్రీధర్, మధు తదితరులున్నారు.

## పేదలకు ఎల్లప్పుడూ అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

– కాంగ్రెస్ నాయకులు మాస్కూరి కాశీరామ్

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



పేద ప్రజలకు అండగా ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ మండల నాయకులు మాస్కూరి కాశీరామ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పేద కుటుంబానికి చెందిన శివరాత్రి కనయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేదలకు ఖరీదైన వైద్యానికి ప్రభుత్వ వరంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహాయం అందిస్తున్నారని అన్నారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకురాలు గొట్టె రుక్మిణి, కాంగ్రెస్ నాయకులు మూడం ప్రదీప్, గొట్టె రవీందర్, నిత్యానందం

## మల్కపేట రిజర్వాయర్‌కు నీటి విడుదల

**కొనరావుపేట, ప్రభాతవార్త.**

కొనరావుపేట మండలంలోని మల్కాపేట రిజర్వాయర్‌లోకి ఇరిగేషన్ శాఖ అధికారులు నీటిని వదిలారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మల్కపేట రిజర్వాయర్‌లోకి నీటిని వదలాలని ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డిని ఆదేశించగా, మంగళవారం కంపోజ్ ద్వారా మల్కపేట రిజర్వాయర్‌కు రెండు రోజుల పాటు 1టిఎంసి నీటిని నింపుతున్నట్లు తెలిపారు. నీటిని విడుదల చేయించినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపించండి

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

2025 మార్చి నెలలో జరిగే కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. మంగళవారం వేములవాడ బార్ అసోసియేషన్ హాల్ లో న్యాయవాదులను కలిసి ఓటు అభ్యర్థించిన ఆయన మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో ఓడిపోయానని, పట్టభద్రుల హక్కులకై మండలిలో పోరాడుతానని, న్యాయవాదిని అయిన నన్ను గెలిపించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, కొడిమ్యాల పురుషోత్తం, పెంట రాజ్ కుమార్, కందుల క్రాంతి కుమార్, కటకం జనార్దన్, బొడ్డు గంగరాజు, బొజ్జ మహేందర్, గుడిసె సుదర్శన్, బొజ్జ నరేష్, సాగరం, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ఉప్పల్‌ను నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ఉప్పల్‌ను నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామసభలో తీర్మానం చేశారు. 2025 జనవరి 7వ తేదీన ఉప్పల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ముజ్జుందర్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామస్తులు పాల్గొని చర్చించి ఉప్పల్‌ను నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాలు, ఉప్పల్‌ను కొత్త మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ముందుకు వచ్చింది. గ్రామాలు ఉప్పల్, ఉప్పులపల్లి, భీంపల్లి, కన్నూర్, కొత్తపల్లి, గుండేడ్, దేశరాజుపల్లి, గుంటూరు పల్లి ( దేశరాజుపల్లి), వానిపర్తి, శంభునిపల్లి, ధర్మరాజు పల్లిలను చర్చల తర్వాత ఉప్పల్ తో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలను కలుపుకొని ఉప్పల్‌ను కొత్త మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ఆమోదిస్తూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది.

## ప్రమాదాల నివారణ కోసమే రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు

-- ఏసిపి శ్రీనివాస్ జీ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని హుజురాబాద్ లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నామని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని సైదాపూర్ మూల మలుపు వద్ద రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా పనులను ఏసిపి పరిశీలించారు. అనంతరం ఏసిపి మాట్లాడుతూ.... వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఎంతో జాగ్రత్తగా నడపాలని, ముఖ్యంగా మత్తు పదార్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాల సంఖ్య చాలా వరకు తగ్గించవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీటు బెల్టు వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే వెహికిల్స్ సీజ్ చేయడంతో పాటు వారి లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి..అభివృద్ధి చేస్తా...

**కొడిమ్యాల ఆత్మీయుల సమ్మేళనంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. వి.నరేందర్ రెడ్డి**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**




పట్టభద్రుల సంక్షేమమే ప్రధాన ఎజెండా అని కొడిమ్యాల మండలానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానని ఉమ్మడి మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలోని 42 శాసనసభ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ పట్టభద్రులతో ముఖాముఖిగా కలుస్తూ మంగళవారం రోజున నరేందర్ రెడ్డి స్వగ్రామమైన కొడిమ్యాల మండల కేంద్రానికి విచ్చేసి మండలంలోని పలు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం జస్టిస్ కుమార్ అయ్యా కళ్యాణమండపంలో కొడిమ్యాల మండల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందితే కొడిమ్యాలను దత్తత తీసుకుంటానని కొడిమ్యాల మండలం ను తెలంగాణలో గుర్తింపు వచ్చేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. తాను ఇన్ని రోజులు విద్యాసంస్థల నిర్వహణ పైన దృష్టి సారించానని అప్పటి ఆంధ్ర కళాశాలలకు దీటుగా తెలంగాణలో అల్ఫోర్స్ విద్యాసంస్థలని స్థాపించి దేశంలోనే పేరు పొందే లా చేసానని అదేవిధంగా ప్రజాసేవలో నిమగ్నమై ప్రజా శ్రేయస్సుకై పాటుపడతానని ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందుతే తన ప్రణాళిక బద్ధంగా ప్రజా శ్రేయస్సుకు తోడ్పడుతానని అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా తన సొంత గ్రామమైన కొడిమ్యాలను అభివృద్ధిలో తెలంగాణలోనే ప్రఖ్యాతిగాంచిన మండలం గా తీర్చిదిద్దుతానని మండలంలో రెండువేల పైచిలుకు పట్టభద్రులు ఉన్నారని వారు తమ మొదటి ప్రాధాన్యత ఓటును కొడిమ్యాల వాసిగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పార్టీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.

## అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

తెలంగాణ రైతన్నలకు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో స్పష్టత ఇవ్వాలని వేములవాడ బిఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. పట్టణంలోని తెలంగాణ చౌక్ లో మంగళ వారం వారు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి లు మాట్లాడుతూ...... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నప్పటికీ రైతులను మోసం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా అధికారం కోసం అసత్య ప్రకటనలు, అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకుని ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. రైతు భరోసా ప్రతి ఎకరానికి 15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతన్నల సంక్షేమం కోసం భారత రాష్ట్ర సమితి ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని రైతు సమాజానికి భరోసా ఇచ్చారు.

## బీర్పూర్ మండలంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మిక పర్యటన

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**ప్రభాతవార్త బీర్పూర్:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక పర్యటన చేసి పలు గ్రామాలను తనిఖీ చేశారు. వివరాల్లోకి వెళితే బీర్పూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ని పరిశీలించి మండల కేంద్రంలో ఇల్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే చేస్తున్న సిబ్బందిని ఇంటింటి సర్వే ను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అధికారులు దగ్గర ఉండి వివరాలను నమోదు చేపించి త్వరితగతన సర్వేన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే అనంతరం చిన్న కొల్వాయి గ్రామం ఇసుక రిచ్ పరిశీలన. ఇందిరమ్మ ఇళ్ల సర్వే అనంతరం మండలంలోని చిన్న కొలువై గ్రామం ఇసుక రిచ్ ను ఎమ్మార్వో తో కలిసి పరిశీలించి.అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక డంపులను రెవెన్యూ మరియు ఎడి మైనింగ్ అధికారులు 118 ట్రాక్టర్ ట్రిప్పులను సీజ్ చేసినట్టు తెలియజేశారు. 118 ట్రిప్పుల ఇసుక డంపు సీజ్ ..ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి కలెక్టర్ సత్యప్రసాద్ ప్రకటన బీర్పూర్ మండలంలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేయాలని రెవెన్యూ మైనింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా చేయాలని తెలిపారు. అలాగే తహసీల్దార్ ల సిబ్బంది అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని తెలిపారు.అలాగే అధికారుల సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టుకుని సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్ తహసిల్దార్ ముంతాజ్ బుద్దీన్, ఎంపీడీవో లచ్చాలు, గిర్దావర్లు శ్రీనివాస్, రాహుల్ వివిధ గ్రామాల కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనని విజయవంతం చేయండి

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త**

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామం లో ఎమ్మార్పీస్ మండల ప్రధాన కార్యదర్శి నలువల లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామ సమావేశం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయకుండా నిర్లక్ష్యం వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ కేంద్రంగా వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని గ్రామ గ్రామాన మాదిగలు లక్షలాదిమందిగా డప్పులతో హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి కిషన్,జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్,నియోజకవర్గ కో ఇన్చార్జి పోడేటి సునీల్,రూరల్ మండల అధ్యక్షులు దాసరి సతీష్,మండల ఉపాధ్యక్షులు మల్యాల జీవన్ గ్రామ అధ్యక్షులు నలువల తిరుపతి ఉపాధ్యక్షులు నలువల గంగయ్య,అజయ్, తిరుపతి గంగయ్య,నరేష్,సుమన్,పవన్,అశోక్ ప్రశాంత్ మధు, తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధి కృషి చేసా

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు డిచ్పల్లి కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి ఎంసమీక్ష సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీప్ దాస్ మున్షీ, టి పి సి సిరాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, టీ ఎస్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి గార్లకు పుష్ప గుచ్ఛాం అందజేసి స్వాగతం పలికారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జగకోసం కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి కి మద్దతు గా పార్టీలో చేరడం జరిగింది అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కొత్త పాత అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లు మోర హనుమండ్లు,అడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు బాలే శంకర్,రవీందర్ రావు,కోల శ్రీనివాస్,గన్నెరాజిరెడ్డి,కౌన్సిలర్ లు,జగిత్యాల నియోజకవర్గ ప్రజా ప్రతినిదులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన



జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలన పై స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ సౌమ్య ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాల, కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ ఎం. సౌమ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా యువతకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుళ్ళు ఐలయ్య, ఎండి. ఫయాజ్ ఉద్దీన్, మహేష్, మౌనిక, కాలేజ్ ప్రిన్సిపల్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ సందర్భంగా మంగళవారం స్థానిక గాంధీ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఉత్తం కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నియోజవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు చిత్రపటానికి జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఏర్రం సతీష్ రెడ్డి, పాతకాల అనిల్, పంజాల అజయ్ గౌడ్, కౌన్సిలర్ కుతాడి రాజయ్య, మార్కెట్ డైరెక్టర్లు సూర్య, తాళ్లపల్లి శ్రీనివాస్, రాజేశ్వరరావు, లింగంపల్లి లింగారావు, దొడ్డ సదానందం, మొలుగూరి రమేష్, పాతకాల సతీష్, అనిల్, మైస సురేష్, చందర్, ప్రవీణ్, శ్రీధర్, తిరుపతి, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి సమస్య లేకుండా చూడాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు సమస్తమండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు జిల్లా పంచాయతీ అధికారి , పిడి టి ఆర్ డి ఏ తో శ్రీయుత అదనపు కలెక్టర్ (స్థా.సం) జిల్లా కలెక్టర్ జగిత్యాల పలు అంశములపై సమీక్ష సమావేశం నిర్వహించి తగు ఆదేశములు జారీ చేసినారు. ఇట్టి సమీక్ష సమావేశం యందు ఎంపీ ఓలు ఎంపీడీవోలు లు విధిగా ప్రతిరోజు వారి మండలాల గ్రామపంచాయతీలను సందర్శించి సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు చేపట్టే పనులను పరిశీలించవలెను. ప్రతిరోజు శానిటేషన్ పనులు జరిగేలా చూడాలి. సానిటేషన్ కొరకు ట్రాక్టర్లు విధిగా గ్రామాలలో తిరుగుతూ చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ కి తరలించాలి. ఇంటి పన్నులకు సంబంధించి డిమాండ్ నిర్ణయించి ,100 ఇంటి పన్నులు వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో త్రాగునీటి సరఫరాలు ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవాలి. ఇందిరమ్మ సర్వే ని 100 పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఈజి ఎస్ లో భాగంగా లేబర్ టర్న్ ఓవర్ ని పెంచుకొని, నిర్దేశించిన పనులను పూర్తి చేసి పేమెంట్ జరిగేలా చూడాలి. నర్సరీలను విధిగా సందర్శించి మొక్కలు పెంచే చర్యలు తీసుకోవాలి.

## రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

కమలాపూర్, ప్రభాత వార్త:



మంగళవారం కమలాపూర్ పోలీసులు, తెలంగాణ సాంస్కృతిక సారధి సహకారంతో కమలాపూర్ బస్టాండ్ వద్ద వాహన చోదకులకు, రోడ్డు భద్రత మార్గదర్శకాలు, జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రహదారి భద్రత, డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డ్రైవర్లకు సిఐ హరికృష్ణ అవగాహన కల్పించడమే లక్ష్యంగా జాతీయ రహదారి భద్రతా మాసంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రాక్టీస్‌కు ప్రాధాన్యతనిస్తూ సిఐ హరికృష్ణ తెలిపారు. ప్రతి వాహనదారుడు విధిగా ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, ప్రయాణీకులందరూ సీట్‌బెల్ట్‌లు ధరించి ప్రయాణించాలని, తలకు గాయాలు కాకుండా ఉండటానికి హెల్మెట్ లను ధరించి వాహనాలను నడపాలని, వేగం పరిమితులకు కట్టుబడి ఉండాలని, ముఖ్యంగా పాఠశాల జోన్‌లు, నిర్మాణ ప్రాంతాలు, నివాస పరిసరాల్లో, నెమ్మదిగా వాహనాలు నడపాలని సూచించారు. ప్రమాదాలను నివారించడానికి మీ వాహనానికి ముందు ఉన్న వాహనానికి మధ్య తగినంత డిస్టెన్స్ ను ఉంచి డ్రైవింగ్ చేయాలని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్లను ఉపయోగించడం, తినడం లేదా సంభాషణలో పాల్గొనడం మానుకోవాలన్నారు. ట్రాఫిక్ రూల్స్, సిగ్నల్స్, సంకేతాలు, గుర్తులను పాటించాలని సూచించారు. ఈ రహదారి భద్రతా మార్గదర్శకాలు, జాగ్రత్తలను అనుసరించడం ద్వారా, డ్రైవర్లు ప్రమాదాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు అని తెలిపారు. తమకు, ఇతరులకు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించవచ్చు అని సిఐ హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక కళాకారులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘ భవనం వద్ద బోరు ప్రారంభం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఎలబాక గ్రామ రెడ్డి సంఘ భవనం వద్ద నీటి వసతి కోసం బోరు ను వేయడానికి హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో నిధులు మంజూరు కాగా మంగవారం సింగిల్ విండో చైర్మెన్ మావురపు భాస్కర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నల్లగొనీ సతీష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాంతా రెడ్డి, రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు మాడ శ్రీనివాస్ రెడ్డి లు గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు.

## జాతీయ ఖోఖోఖో జట్టుకు ఎంపికైన జోగేంద్ర శ్రీరామ్ కు సత్కారం

దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 7 ప్రభాతవార్త :

మండల పరిధిలోని గండులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జోగేంద్ర శ్రీరామ్ మహారాష్ట్రలోని కోల్‌పూర్ లో జరిగే జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మస్తాన్ అలీ గ్రామ పెద్దల సమక్షంలో జోగేంద్ర శ్రీరామ్, తండ్రి పవన్ కుమార్ పాఠశాల పిడిని సాలువుతో సత్కరించి అభినందించారు. జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి, చదువుతున్న పాఠశాలకు ,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే జారే ఆకాంక్షించారు.

## హెచ్పిసిఎల్ లారీ ఆజార్డ్ యూనియన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా వంగ కిరణ్

ప్రభాత వార్త, కమలాపూర్:

కమలాపూర్ మండలం కేంద్రంలోని హెచ్పీసీఎల్ గ్యాస్ ప్లాంట్, లారీ ఆజార్డ్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి కమిటీ నూతన అధ్యక్షుడిగా గూడూరు గ్రామానికి చెందిన వంగ కిరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా లోగిని రాము, ప్రధాన కార్యదర్శి రజిని బాబు, కార్యదర్శి తిరుపతి రెడ్డి, క్యాషియర్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీ గౌరవ అధ్యక్షులుగా జమలాపురం సాంబారావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ అధ్యక్షులుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకుగాను సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపాడు.

## మోడల్ స్కూల్ లో దరఖాస్తులకు ఆహ్వానం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ నందు 2025 – 2026 విద్యా సంవత్సరమునకు గాను 6 నుండి 10 వ తరగతుల లో ప్రవేశం పొందుట కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనిత తెలిపారు. జనవరి నుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 13 మే 2025న ప్రవేశ పరీక్ష నిర్వహించబడునన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకొని సంబంధించిన కాపీని మోడల్ స్కూల్ నందు అందజేయాలన్నారు. 6 తరగతిలో 100 సీట్లు, 7 నుండి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లకు అనుగుణంగా భర్తీ చేయబడునని తెలిపారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టి, బీసీ, పిహెచ్, ఈడబ్ల్యూఎస్ వారికి రూ. 125, ఒసి క్యాటగిరీకి చెందిన వారికి రూ. 200 చెల్లించాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవాలన్నారు.

## జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులకు ఘన సన్మానం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:




ఇటీవల నూతనంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వేరంనేని పరుశురాములు రావు, పట్టణ అధ్యక్షులుగా సుంకరి రమేష్ లను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసి మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాకమల్ల అశోక్, దొగ్గల భాస్కర్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ........ కష్ట కాలంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి మాకు పదవులు కట్టబెట్టడం చాలా సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో పార్టీ పటిష్టత అభివృద్ధి కోసం మరింత కష్టపడి కలిసికట్టుగా పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. మమ్ముల్ని నియమించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబుకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జీసీసీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

దమ్మపేట రూరల్ ,జనవరి 7 ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా జీసిసి సివిల్ సప్లై హమాలీలు తమ న్యాయమైన హక్కుల కోసం గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఇవ్వాల్సిన వేతన ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరములకు ఒకసారి రేట్లు పెంచాలి పిఎఫ్ సౌకర్యం కల్పించాలి పని భద్రత కల్పించాలి 2024 నుండి ఏరియల్ చెల్లించాలి హమాలీలు అందరికీ ఐడి కార్డులు ఇవ్వాలి 60 సంవత్సరాల పైబడిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి జీసిసి కమిషనర్ హమాలీల న్యాయమైన సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందించి న్యాయం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర డిమాండ్ చేశారు.

## ఐమాక్స్ లైట్ల ప్రారంభం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం రాత్రి ఐమాక్స్ లైట్ల ను హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు, క్రీడాకారులకు, వాకర్స్ కు ఉపయోగకరంగా ఉండేందుకుగాను నాలుగు లక్షల రూపాయల వ్యయంతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, తొగరు సదానందం, పాల కిషన్, తిరుమల్ రెడ్డి, ముత్యం రాజు, కల్లపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, కుమారస్వామి, కమిషనర్ సల్వాది సమ్మయ్య, ఏఈ సాంబరాజు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, నాయకులు గందె శ్రీనివాస్, హనుమాన్ దేవాలయం చైర్మన్ కొలిపాక శంకర్, కొల్లూరు కిరణ్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, సందమల్ల బాబు, అప్సర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## చైనా మాంజ అమ్మితే కఠిన చర్యలు

### -- సిఐ తిరుమల్ గౌడ్

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ప్రభుత్వ నిషేధిత చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని పలు కిరాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ సమీపిస్తుండడంతో చాలా మంది గాలిపటాలను ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుండడంతో ముందస్తుగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. చైనా మాంజలు ఉపయోగించడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతాయన్నారు. కొన్ని సందర్భాల్లో మాంజాతో ప్రజలతో పాటు పక్షుల ప్రాణానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా గాలిపటాలు ఎగరవేసే సమయంలో పక్షులు గాలిపటం సమీపంలోకి వచ్చినప్పుడు మాంజాలు వాటికి తాకి మరణించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన మాంజాను హుజురాబాద్ లో అమ్మకం చేస్తే వారిపై కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల కు అల్పాహారం అందజేత

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదువుకునే విద్యార్థులకు మంగళవారం అల్పాహారాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే నిరుపేద విద్యార్థులకు పరీక్షల సమయంలో అదనపు తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటుండడం వల్ల వారికి ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం కళాశాల అధ్యాపకులంతా కలిసి అల్పాహారాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొని పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వనమాల మురళీ మోహన్, విజేందర్ రెడ్డి, తులసీదాస్, పున్నం చందర్, వాసుదేవ రావు, బండి రాజశేఖర్, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఈత చెట్లను తొలగించిన వ్యక్తులపై ఎక్సైజ్ శాఖ అధికారుల చర్యలు తీసుకోవడం లేదు

### -- మడిపల్లి గౌడ సంఘం నాయకులు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గత నెల 28వ తేదీన ఆకుల కొమురయ్య అనే వ్యక్తి ఈత చెట్లను దౌర్జన్యంగా తొలగించాడని, అతనిపై ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని, అయినా ఇప్పటివరకు చర్యలు తీసుకోవాలని మడిపల్లి గౌడ సంఘం నాయకులు అన్నారు. గీతా కార్మికుల జీవనోపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈత చెట్లను పెంచాలని అధికారికంగా కార్యక్రమాలు చేపట్టి మొక్కలు నాటుతున్నప్పటికీ వాటిని పట్టించుకున్న పాపాన పోక పోవడమే కాకుండా ఈత చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని గీతా కార్మికులు గత 12 రోజుల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వైఖరి చూపడం పట్ల గీతా కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు అండగా ఉండాల్సిన ఎక్సైజ్ అధికారులే దౌర్జన్యంగా వాటి తొలగించిన వారికి వత్తాసు పలుకుతున్నారని పలువురు గీతా కార్మికులు ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## భద్రాచలంలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో జమ్మికుంట నృత్య బృందం...

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భద్రాచలంలో సోమవారం రాత్రి జరిగిన బ్రహ్మోత్సవాల్లో జస్విత నాట్య కళ బృందం నృత్య విద్యార్థులు నృత్యాలు అలరించాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో నృత్య బృందం గురువు బాదేల స్వప్నలత పాల్గొన్నారు. నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు భద్రాచలం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందజేశారు.



## అక్రమంగా నిల్వ చేసిన ఆరు వందల బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

*ఖమ్మం క్రైం, ప్రభాతవార్త*



ఖమ్మం నగరంలోని ఖానాపురం ఇండస్ట్రియల్ ఏరియా లోని పాత రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన ఆరు వందల బస్తాల ప్రజా పంపిణీ బియ్యం ను మంగళవారం ఖానాపురం హావేలి పీఎస్ సీఐ భాను ప్రకాష్ పట్టుకున్నట్లు తెలిపారు. ప్రజా పంపిణీ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని అన్నారు. పట్టుబడి నబియ్యం ఎక్కడి నుంచి సేకరించి, ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరు ఈ పనికి పురామయించారనే అనే కోణంలో విచారణ చేపట్టినట్లు తెలిపారు. ప్రాథమికంగా షేక్ నజీర్ (28) అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని, తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

## తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### - మణుగూరు సీఐ సతీష్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*



ప్రతిఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలో జాతీయరోడ్డు భద్రతావారోత్స వాల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతివాహనదారుడు సరైన ధృవీకరణపత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్‌రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. తొలుత ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో ఎలమందల ఏకగ్రీవం

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 7 ప్రభాత వార్త*

నాయి బ్రాహ్మణ సంగం ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎలమందల జగదీష్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ సభ్యులు,మిత్రులు రంగులు చల్లుకుని అభినందనలు తెలిపారు.రోటరీ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ప్రధాన కూడళ్ళ ను కలుపుతూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ తనతో పాటు కార్యదర్శి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నేటి నుంచి ఇంకా తనపై బాధ్యత పెరిగిందని,సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడికి ఏ ఇబ్బంది వచ్చిన అందుబాటులో ఉండి ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.త్వరలో సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి సంఘం యొక్క ఐడి కార్డు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సురభి సందీప్, కొలిపాక రాఘవేందర్, యలమందల శీను, దోమ కొండ నాగేశ్వరరావు, శ్రీపతి రామనాథం,యలవందల కోటయ్య,, శ్రీకాద శ్రీనివాస్, శ్రీరాములు సైదులు,శతకోటి వెంకటేష్,యలమందల రామారావు కొలిపాక రాఘవేంద్రరావు, వంగూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.